www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 297 ISSUE : 297 | మంగళవారం, 24 మార్చి, 2026 TUESDAY, MARCH 24, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యం ఖూనీ

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధ్వజం



2 లో..



# కుప్పకూలిన సైనిక విమానం

- 90 మంది మృతి? • గాయాలతో బయటపడిన మరో 20 మంది
- బలగాలను తరలిస్తుండగా దుర్ఘటన
- పుటుమాయో ప్రావిన్స్‌లో ఘటన
- కొలంబియా రక్షణ మంత్రి పెడ్రో సాంచెజ్ ప్రకటన

ప్రావిన్స్: దక్షిణ అమెరికా దేశమైన కొలంబియాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సైన్యానికి చెందిన సీ130 హెర్క్యులస్ రవాణా విమానం 110 మంది సిబ్బందితో ప్యూర్టో లెగుయిజామో పట్టణం నుంచి టేకాఫ్ అవుతున్న సమయంలో కుప్పకూలింది. ల్యాండింగ్ అవుతున్న క్రమంలోనే సాంకేతిక సమస్య తలెత్తి కుప్పకూలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ దుర్ఘటనలో 90 మంది సైనికులు చనిపోగా.. మరో 20 మంది గాయాలతో బయటపడిట్లు కొలంబియా రక్షణ మంత్రి పెడ్రో సాంచెజ్ ప్రకటించారు.

# మాది స్మార్ట్ గవర్నెన్స్

- విధి నిర్వహణలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.కోటి బీమా అందచేత • సిగ్నల్స్ ఫ్రీ సిటీ కోసం కసరత్తు • మధు రిడ్జ్ పార్క్ అపార్ట్మెంట్ దేనికీ పనికిరాదు • కేంద్రం సూచనతోనే మెట్రో స్వాధీనం.. • శాసనమండలిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 23:

రాష్ట్రంలో తమది కేవలం గుడ్ గవర్నెన్స్ కాదని.. 'స్మార్ట్ గవర్నెన్స్' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ శాసనమండలిలో హైదరాబాద్ నగరాభివృద్ధిపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఐదు మెట్రో నగరాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఢిల్లీలో కాలుష్యం కారణంగా పాఠశాలలకు, కార్యాలయాలకు సెలవులు ఇస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ముంబైలో వర్షం వచ్చిందంటే జనజీవనం స్తంభించి ఎటూ కదలలేని పరిస్థితి ఉంటుందని అన్నారు. కానీ హైదరాబాద్ అంటే 'లేక్స్ అండ్ రాక్ సిటీ' అని కొనియాడారు. ప్రస్తుతం ఓల్డ్ సిటీగా పిలవబడే ప్రాంతమే అసలైన ఒరిజినల్ సిటీ అని ఆయన స్పష్టం చేశారు.అద్భుతమైన హైదరాబాద్ నగరంలో మానవ తప్పిదాల వల్లే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రజల ఆర్థిక స్తోమత పెరగడంతో వాహనాల సంఖ్య పెరిగి ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని అన్నారు. అందుకే గతంలో బేగంపేట నుంచి శంషాబాద్కు విమానాశ్రయాన్ని తరలించామని గుర్తు చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో రద్దీని తగ్గించేందుకు చర్లపల్లి టెర్మినల్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. గతంలో దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో.. ప్రస్తుతం 9వ స్థానానికి పడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం క్యూర్, ప్యూర్, రేర్ పాలసీతో ముందుకు వెళ్తోందని చెప్పారు. కాలుష్యకారక పరిశ్రమలను పూర్తిగా ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలిస్తామని, మిగతా 2లో..



## ప్రపంచానికి పొంచి ఉన్న ఆర్థిక ముప్పు

- 3 వారాలుగా కొనసాగుతున్న యుద్ధంతో పశ్చిమ ఆసియాలో పరిస్థితి ఆందోళనకరం • ప్రజలకు ఇంధనం, వంట గ్యాస్ కొరత లేకుండా చూస్తున్నాం • యుద్ధంలో చిక్కుకున్న భారతీయ పౌరులను కాపాడటానికి చర్యలు • యుద్ధంపై పార్లమెంట్లో ప్రధాని నరేంద్ర మోదీ • 53లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉంది • దౌత్యపరమైన అంశంలో భారత్ స్పష్టంగా ఉంది.. • పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు యత్నిస్తున్నట్టు వెల్లడి

2 లో..




## ఉద్యోగుల మెడికల్ బిల్లులు మొత్తం క్లియర్ చేశాం

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 23:

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

మిగతా 2లో..



2 లో..

## ఐదు రోజులు యుద్ధానికి బ్రేక్

- ఇరాన్‌పై తాత్కాలిక విరామం ప్రకటిస్తున్నట్టు ట్రంప్ వెల్లడి • ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలపై దాడులు నిలిపివేస్తున్నట్టు ట్రుత్ సోషల్ పోస్ట్‌లో ప్రకటన!


మిగతా 2లో..

## మొయినాబాద్ ఫామ్ హౌజ్ డ్రగ్స్ కేసులో ఆ ముగ్గురికి పోలీసు కస్టడీ

2 లో..

## బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం

- అసెంబ్లీలో హరీశ్‌రావు వర్సెస్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి • సీబీఐ, ఈడీ కేసుల్లో నిందితుడిగా ఉన్న ప్రేమ్ చంద్ గార్గ్‌ని బియ్యం ఎగుమతులకు అడ్వైజర్‌గా ఎందుకు నియమించుకున్నారు? • 10లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఫిలిప్పీన్స్‌కు ఎగుమతి చేస్తామని 22,750 టన్నుల దగ్గరే ఎందుకు ఆగిపోయింది? • అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన ఆరోపణలు





హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 23:

రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో బియ్యం ఎగుమతుల చుట్టూ భారీ కుంభకోణం జరిగిందంటూ ఇవాళ అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల కేసుల్లో నిందితుడిగా ఉన్న వ్యక్తిని ప్రభుత్వానికి అడ్వైజర్గా ఎలా నియమించుకుంటారని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై తక్షణమే 'హౌజ్ కమిటీ' వేయాలని డిమాండ్ చేశారు. వేల మిగతా 2లో..



## రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు ఏప్రిల్ 9లోగా చెల్లించాలి

- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు • తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి కోర్టుకి హాజరవ్వాల్సిందేనని న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 23:

తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శిపై హైకోర్టు న్యాయమూర్తి నామవరపు రాజేశ్వర రావు సోమవారం నాడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలాది మంది తెలంగాణ విశ్రాంత ప్రభుత ఉద్యోగులు తమ పదవీవిరమణ బాకాయిలు దాదాపు రెండేళ్లయినా ప్రభుత్వం చెల్లించడం లేదని గత ఏడాది కోర్టుని ఆశ్రయించారు. అందుకు స్పందిస్తూ న్యాయమూర్తి రాజేశ్వర రావు ఆ బాకాయిలను సత్వరం చెల్లించాల్సిందిగా గత సంవత్సరం ఆదేశాలు ఇచ్చారు. అయితే, సంవత్సరం పైచిలుకు గడిచినా ఆ ఆదేశాలను ప్రభుత్వం పూర్తిగా అమలు చేయకపోవడంతో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు కోర్టు ధిక్కార నేరం కింద ప్రభుత్వ మిగతా 2లో..





## హైకోర్టులో దానం, స్పీకర్‌కు చుక్కెదురు

- కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు
- పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో న్యాయస్థానం కీలక ఆదేశాలు

2 లో..

## ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపన్ను చట్టం

2 లో..

- అమలుకు సిద్ధమైన కేంద్రం • వేతన జీవులకు ఊరటనిచ్చేలా పలు మార్పులు

## మాగంటి గోపీనాథ్ కుటుంబంలో మరో విషాదం

- గోపీనాథ్ కుమార్తెలు ప్రయాణిస్తున్న కారు ఓఆర్ఆర్‌పై బోల్తా • పెద్ద కుమార్తె పరిస్థితి అత్యంత విషమం
- చిన్న కుమార్తెకు స్వల్ప గాయాలు

2 లో..

సంపుటి: 1 సంచిక: 297 వార్త వేదిక సూర్య || మంగళవారం, 24 మార్చి, 2026 ||

# స్మార్ట్ గవర్నెన్స్‌పై దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆ భూములను మల్టీ జోన్లుగా వినియోగించుకోవచ్చని సీఎం స్పష్టం చేశారు.

**కేంద్రం సూచనతోనే మెట్రో స్వాధీనం..**

మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ సంస్థ సహకరించడం లేదని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అందుకే కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని తెలిపారు. కంటోన్మెంట్ కారణంగా ఉత్తర తెలంగాణ నుంచి నగరానికి వచ్చే ప్రజలు అవస్థలు పడుతున్నారని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పంజాగుట్ట, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సిగ్నల్స్ వద్ద వాహనాలు ఆగకుండా వెళ్లేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం వివరించారు. దేశంలో ఎన్నో నగరాలున్నా ప్రధానంగా ఐదు నగరాల గురించి మాత్రమే చర్చించుకుంటాం. పొలిటికల్ రాజధానిగా ఢిల్లీ, ఫైనాన్షియల్ కేపిటల్ ముంబై, బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాల గురించి చర్చించుకుంటాం . పొలిటికల్ కేపిటల్‌గా ఉన్న ఢిల్లీలో కాలుష్యం కారణంగా పాఠశాలకు, ఆఫీసులకి సెలవులు ఇస్తున్నారు. ముంబై లో వర్షాలు వస్తే వరదలు వచ్చే పరిస్థితి. ఫైనాన్షియల్ కేపిటల్‌గా ఉన్న ముంబైలో నివసించలేని పరిస్థితి వుంటోంది. బెంగుళూరులో విపరీతమైన ట్రాఫిక్క్, చెన్నైలో వరదలతో ఇబ్బందులు పడే పరిస్థితి. హైదరాబాద్ రాక్స్ అండ్ లేక్స్ సిటీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం అయన శాసనమండలిలో మాట్లాడారు. అది ఓల్డ్ సైట్ అని మనం చెప్పుకుంటున్నా అది ఒరిజినల్ సిటీ. చార్మినార్, గుల్జార్ హౌస్, మనం ఉన్న శాసన మండలి ఎన్నో చారిత్రక కట్టడాలు నగరంలో ఉన్నాయి . ఇలాంటి ఘన చరిత్ర ఉన్న నగరంలో మానవ తప్పిదాలతో సమస్యలు వస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో ప్రధానంగా వాహనాల సంఖ్య పెరిగింది. వీటికి పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది . రవాణాలో రోడ్లు, రైల్వే, ఎయిర్ పోర్టు, పోర్టు కీలకం . సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, చర్లపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి చేసుకున్నాం . మెట్రోను నిర్మించుకున్నాం.. దేశంలో వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణను మూడు జోన్లుగా విభజించుకున్నాం. క్యూర్, ప్యూర్, రేర్ అని మూడు జోన్లుగా విభజించాం. ఔటర్ రింగురోడ్డు ఇన్ సైడ్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ. . ఈ ప్రాంతంలోని కాలుష్య కారక పరిశ్రమలకు ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలిస్తే మధ్యతరగతికి భూమి అందుబాటులోకి వస్తుంది. నగరం నివాస యోగ్యంగామారుతుంది . రోడ్లను అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్ అని మూడు భాగాలుగా అభివృద్ధి చేసుకుంటున్నాం . ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు ప్రణాళికలు తీసుకున్నాం. 29 ప్రాంతాల్లో జరుగుతున్న పనుల ప్రణాళికలు మీముందు పెట్టాం . మెట్రో పై ఎల్ అండ్ టీ తో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు నిర్ణయించాం. మెట్రోలో లాస్ట్ మైల్ కనెక్టివీటీ లేదు.. అందుకే మెట్రోను విస్తరిస్తున్నాం. మెట్రో విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. త్వరలోనే మెట్రో విస్తరణకు త్వరలోనే చేపట్టబోతున్నాం. ఒక దూర దృష్టితో ప్రణాళికలు రూపొందించాం. పారదర్శకంగా పనులు జరిగేలా ప్రతీ విభాగానికి ఒక పాలసీని తీసుకొచ్చాం. ఇప్పుడు మనం దృష్టి సారించాల్సింది గుడ్ గవర్నెన్స్ పై కాదు.. స్మార్ట్ గవర్నెన్స్. పరిపాలన సౌలభ్యం, అధికారుల మధ్య సమన్వయం ఉండేలా కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి పరిధిని ఒకే విధానం తీసుకొచ్చామని అన్నారు. మూసీ రీవర్ డెవలమెంట్ కార్పొరేషన్ ప్రారంభించింది తామే అని సిరిసిల్ల ఎమ్మెల్యే చెప్పాడు. ప్రారంభించి మీరు వదిలేస్తే మేం ముందుకు తీసుకెళుతున్నాం.. మీకున్న అభ్యంతరమేంటి? మూసీ ప్రక్షాళనపై ఎందుకు రాజకీయం చేస్తున్నారు. ఆపాలని కాకుండా ముందుకు తీసుకెళ్లడానికి సలహాలు ఇవ్వండి. ప్రాజెక్టును ఆపాలన్న ఆలోచన నుంచి బయటకు రండని అన్నారు.

**సిగ్నల్స్ ఫ్రీ సిటీ కోసం కసరత్తు**

హైదరాబాద్ను అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామని వీటి నిర్మాణం ద్వారా నగర రూపు రేఖలు పూర్తిగా మారిపోతాయని అన్నారు. నాలుగో రోజు అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొని ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబిచ్చిన సీఎం.. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ బాగా పెరిగిందన్నారు. ఎక్కడా ట్రాఫిక్ ఆగకూడదనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రోడ్లను అండర్పాస్లు, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్లుగా విభజించామన్నారు. శామీర్పేట, మేడ్చల్ వైపు ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల కోసం కేంద్ర సంస్థలతో మాట్లాడి భూమి తీసుకుంటున్నామన్నారు. బేగంపేట వద్ద పైన విమానాలు ఎగిరితే.. కింద అండర్పాస్ టన్నెల్ వస్తోందన్నారు.హైదరాబాద్ చారిత్రక నగరమని అనేక గొప్ప కట్టడాలు ఉన్నాయన్నారు. మానవ తప్పిదాల వల్లే ఇవాళ అనేక సమస్యలు వస్తున్నాయని.. ఆదాయ మార్గాలు పెరిగి ప్రతి కుటుంబంలో కార్లు పెరిగాయాన్నారు. నగరంలో ట్రాఫిక్ రద్దీ పెరగడం వల్లే మెట్రో, ఎంఎంటీఎస్ విస్తరించుకున్నామని చెప్పారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ రోడ్ల విస్తరణకు ఇబ్బందులు ఉన్నాయని అయినా సరే సిగ్నల్స్ వద్ద ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రద్దీ ప్రాంతాల్లో ఫుట్పాత్ ఆక్రమణలు తొలగిస్తున్నామని.. చిరువ్యాపారులకు ఇతరచోట్ల స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. నగరంలోని పలుచోట్ల మల్టీ లెవల్ కారు పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. దూరం తగ్గించేందుకు ఎలివేటెడ్ కారిడార్లు వేస్తున్నామని.. సిటీ మధ్య నుంచి అన్ని ప్రాంతాలకు ఎలివేటెడ్ కారిడార్లు వస్తాయన్నారు. రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్ వెల్లడించారు. క్యూర్, ప్యూర్, రేర్గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామన్నారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నామని.. ప్యూర్ రీజియన్లో పరిశ్రమలు ఉంటాయన్నారు. క్యూర్లో సర్వీస్ సెక్టార్, ప్యూర్లో ఇండస్ట్రియల్ సెక్టార్, రేర్లో అగ్రికల్చర్ సెక్టార్ ఉండేలా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నామన్నారు. ఆన్లైన్లోనే లెసెన్సులు రెన్యువల్ చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరిపాలన అంతా ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చామని సీఎం వెల్లడించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ముందుకు రాలేదని.. కేంద్రప్రభుత్వ నిబంధన వల్ల మెట్రోను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. రూ.15 వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకున్నామన్నారు. మెట్రోను మరో 76 కిలోమీటర్లు విస్తరిస్తామని.. మెట్రో విస్తరణపై కేంద్రం కూడా సానుకూలంగా స్పందించిందని అన్నారు. ఇక డ్రైనేజ్ వ్యవస్థను మారిస్తే మూసీ సుందరీకరణ త్వరగా పూర్తవుతుందన్నారు. సబర్మతి, యమున, గంగాను ప్రక్షాళన చేస్తామని అక్కడి సీఎంలు చెబుతున్నారని.. గుజరాత్ అభివృద్ధిలో బీజేపీకి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతిచ్చిందని గుర్తు చేశారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి సైతం అందరూ కలిసి రావాలని సీఎం రేవంత్ కోరారు.

**మధు రిడ్జ్ పార్క్ అపార్ట్మెంట్ దేనికీ పనికిరాదు**

గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భాగంగా భూములు కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్న మధు రిడ్జ్ పార్క్ అపార్ట్మెంట్ భవిష్యత్తులో ఎందుకూ పనికిరాదని, దానిని ఎవరూ కొనబోరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇవాళ శాసనమండలిలో హైదరాబాద్ నగరాభివృద్ధిపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసలు గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం తాము ఆ అపార్ట్మెంట్ కావాలని అడగలేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'వాళ్లకు సమస్య ఉందని చెబుతున్నా కొందరు వినిపించుకోవడం లేదు. గాంధీ సరోవర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 98 ఎకరాల డిఫెన్స్ భూమిని ఇస్తోంది. టూరిజం శాఖ వద్ద మరో 100 ఎకరాల భూమి ఉంది. మధు రిడ్జ్ పార్క్ అపార్ట్మెంట్ తీసుకోకపోయినా ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టుతో ఎలాంటి ఇబ్బంది లేదు' అని క్లారిటీ ఇచ్చారు.అయితే, 2005-06లో ఆ అపార్ట్మెంట్కు అనుమతులు పొందినప్పుడు దానిని ఒక చిన్న నాల కింద చూపించి, కేవలం 9 మీటర్ల బఫర్ జోన్తో పర్మిషన్ తెచ్చుకున్నారని సీఎం గుర్తు చేశారు. కానీ 2012, 2016 నిబంధనల ప్రకారం బఫర్ జోన్ పరిమితి 50 మీటర్లకు చేరడంతో అది ఇప్పుడు మూసీ నది పరివాహక ప్రాంతంగా మారిపోయిందన్నారు. '50 మీటర్ల నిబంధన ప్రకారం మార్క్ చేస్తే.. నేడు సగం అపార్ట్మెంట్ బఫర్ జోన్లోనే ఉంది. రేపు భవిష్యత్తులో ఆ ఫ్లాట్లను అమ్ముకోవడానికి లేదా కొనుక్కోవడానికి ఎవరూ ముందుకు రారు. ఒకవేళ వాళ్లకు ఇష్టమైతే, ఆ భూమిని ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం అప్పగిస్తే.. నిబంధనల ప్రకారం నష్టపరిహారం ఇచ్చి ప్రత్యామ్నాయం చూపించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు'అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## హైకోర్టులో దానం, స్పీకర్‌కు చుక్కెదురు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 23:

బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యే దానం నాగేందర్ సభ్యత్వంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్పై ఇవాళ హైకోర్టు విచారణ చేపట్టింది. కాంగ్రెస్ బీ ఫామ్పై ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్ను అనర్హుడిగా ప్రకటించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు.అనంతరం, స్పీకర్ తరఫున అడ్వకేట్ జనరల్ (AG) సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యేల ఫిరాయింపులపై ఇటీవల దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులను ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు.. ఈ వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయాలని స్పీకర్తో పాటు ఎమ్మెల్యే దానం నాగేందర్కు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఏప్రిల్ 16కు వాయిదా వేసింది. ప్రస్తుతం ఈ కేసులో స్పీకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇచ్చే వివరణపైనే అందరి దృష్టి నెలకొంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ఈ కేసు భవిష్యత్తులో ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

## అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యం ఖూనీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 23:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజాగ్రహాన్ని అణిచివేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హెచ్చరించారు. బీజేపీ చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డుకోవడం, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుతో పాటు సీనియర్ నేతలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఆయన ఖండించారు. శాంతియుత నిరసనలను అడ్డుకోవడం ప్రభుత్వ అభద్రతాభావానికి నిదర్శనమని, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన కాకుండా పోలీస్ రాజ్యం నడుస్తోందని విమర్శించారు. ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై గళమెత్తుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడం దుర్మార్గమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పోలీసు బలగాలతో అడ్డుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుతో పాటు పలువురు సీనియర్ నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని కిషన్ రెడ్డి ఖండించారు. తెలంగాణలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? లేక పోలీసులతో పాలన సాగిస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కూడా కాలరాయడం కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకత్వానికి పరాకాష్ట అని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే అరెస్టులు చేయడం వారి అభద్రతాభావాన్ని సూచిస్తోందని పేర్కొన్నారు.అధికారంలోకి రావడం కోసం పచ్చి అబద్ధాలతో ప్రజలను నమ్మించి, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. రైతులు, యువత, మహిళలు తమకు న్యాయం ఎప్పుడు జరుగుతుందని ప్రశ్నిస్తుంటే, సమాధానం చెప్పలేక ప్రభుత్వం ఉలిక్కిపడుతోందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్కు ప్రజా సంక్షేమం కంటే కమిషన్ల వసూళ్లపైనే మక్కువ ఎక్కువగా ఉందని ఘాటుగా విమర్శించారు.అరెస్టులు, లాఠీచార్జీలతో బీజేపీ పోరాటాన్ని అణచివేయలేరని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల పక్షాన నిలబడి నిలదీయడం తమ బాధ్యత అని, అవినీతి మరియు అసమర్థ పాలనను గద్దె దించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇది కేవలం ఆరంభం మాత్రమే. రానున్న రోజుల్లో ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని ఆయన ప్రకటించారు. ప్రజలు ప్రభుత్వంపై విసిగిపోయి ఉన్నారని, త్వరలోనే ప్రజాగ్రహం ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచక తప్పదని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ఉద్యోగుల మెడికల్ బిల్లులు మొత్తం క్లియర్ చేశాం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగుల సమస్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రశ్నలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. భట్టి మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించింది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచింది. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 61సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడింది. ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయి. మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.

# ప్రపంచానికి పొంచి ఉన్న ఆర్థిక ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో గత నెల 28 నుంచి కొనసాగుతోన్న యుద్ధంపై పార్లమెంట్లో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. ఈ యుద్ధం కారణంగా ప్రపంచానికి ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందని మోదీ అన్నారు. ఈ యుద్ధం వల్ల ప్రజలకు ఇంధనం, వంట గ్యాస్ కొరత లేకుండా చూస్తున్నట్టు తెలిపారు. హర్మూజ్ జల సంధిని ఇరాన్ నియంత్రించడంతో ట్యాంకర్ల రవాణా నిలిచిపోయిందని, దీంతో ఆయిల్, గ్యాస్కు కొరత ఏర్పడిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మూడు వారాలుగా కొనసాగుతున్న యుద్ధంతో పశ్చిమాసియాలో పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని అన్నారు. ఈ సంఘర్షణ ప్రభావం ప్రపంచంపై ఉందని, భారత్కు ఎన్నో సవాళ్లను తీసుకొచ్చిందని చెప్పారు. గల్ఫ్ దేశాల్లో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, యుద్ధంలో చిక్కుకున్న భారతీయ పౌరులను కాపాడటానికి చర్యలు చేపట్టామని మోదీ తెలిపారు. ఇప్పటి వరకూ గల్ఫ్ దేశాల నుంచి 3.75 లక్షల మందిని స్వదేశానికి తీసుకొచ్చినట్టు మోదీ తెలిపారు. అలాగే, ఇరాన్ నుంచి 1,000 మంది క్షేమంగా భారత్ చేరుకున్నారని ప్రధాని పేర్కొన్నారు.గల్ఫ్ దేశాల నుంచి భారత్ గణనీయమైన పరిమాణంలో ముడి చమురు, గ్యాస్ను దిగుమతి చేసుకుంటున్నందున, ఇరాన్ యుద్ధం ఒక ఆందోళనకరమైన పరిస్థితిని సృష్టిస్తోందని తెలిపారు. అయితే, యుద్ధానికి ముందు దేశానికి 13 లక్షల బ్యారెళ్ల చమురు, ఎల్పీజీలో 85 శాతానికి పైగా సరఫరా చేసిన హర్మూజ్ జలసంధిని ఇరాన్ నియంత్రించడంతో ఏర్పడిన అస్థిరతకు భారత్ ప్రభావితమవుతోందని ప్రధానమంత్రి అన్నారు. ప్రజలకు పెట్రోల్, వంట గ్యాస్ కొరత లేకుండా చూస్తున్నామని, ఎల్పీజీలో 60 శాతం దేశీయంగా ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని మోదీ వివరించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయ్యిందని మోదీ పేర్కొన్నారు. భారత్లో పెట్రోల్, డీజిల్కు కొరత లేదని, తగినన్ని నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ నిల్వలు ఉన్నట్టు ఈ సందర్భంగా తెలియజేశారు. ఎటువంటి సంక్షోభాన్నైనా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అంతేకాదు, ఈ యుద్ధాన్ని ఆపేందుకు తన వంతు కృషి చేస్తున్నట్టు చెప్పిన ప్రధాని.. అన్ని దేశాధినేతలతో మాట్లాడుతున్నట్టు చెప్పారు.'గత 11 ఏళ్లలో మన ఇంధన దిగుమతులను వైవిధ్యభరితం చేశాం... ఇంతకుముందు 27 దేశాల నుంచి దిగుమతి చేసుకునేవాళ్లం.. ఇప్పుడు 41 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్నాం. మన వద్ద 53 లక్షల మెట్రిక్ టన్నుల వ్యూహాత్మక నిల్వలు ఉన్నాయి. చమురు, గ్యాస్, ఎరువులను రవాణా చేసే ట్యాంకర్లు దేశానికి సురక్షితంగా చేరుకునేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని ప్రధాని మోదీ లోక్సభకు వివరించారు. హర్మూజ్ నుంచి భారతదేశానికి వచ్చే చమురు, గ్యాస్, ఎరువుల ట్యాంకర్లు అవి ఏ జెండాతో ఉన్నప్పటికీ సురక్షితంగా చేరుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాని తెలిపారు. పెట్రోల్ ఇథనాల్ శాతాన్ని పెంచేందుకు ఇప్పటికే కొనసాగుతున్న కార్యక్రమం వల్ల కూడా దేశం ప్రయోజనం పొందుతోందని ప్రధానమంత్రి అన్నారు. దీనివల్ల భారత్ తక్కువ ముడి చమురును కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. 'మనం పెట్రోల్లో 20 శాతం ఇథనాల్ కలుపుతాం... అందువల్ల 4.5 కోట్ల బ్యారెళ్ల చమురును దిగుమతి తగ్గింది' అని ఆయన వివరించారు పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చూస్తున్నాం. హర్మూజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్కు వస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. రైల్వేల విద్యుదీకరరణతో 180 కోట్ల డీజిల్ ఆదా అయిందన్నారు. ప్రపంచానికి ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉంది. భారత్పై మాంద్యం ప్రభావం లేకుండా చూస్తున్నామన్నారు

**53లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్**

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితిపై ఇవాళ ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడారు. దౌత్యం, చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. దౌత్యపరమైన అంశంలో భారత్ స్పష్టంగా ఉందని, శ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ ప్రయత్నిస్తోందన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు దాడులు చేస్తున్న నేపథ్యంలో పశ్చిమాసియా పరిస్థితులు ఆందోళనకరంగా మారిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో చమురు సమస్యలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తన ప్రసంగంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఈ యుద్ధం నుంచి ఉద్భవించే పరిస్థితులు చాన్నాళ్లు ప్రభావం చూపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ పరిస్థితులను ఎదుర్కోనేందుకు సిద్ధంగా ఉండాలని, ఐక్యంగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని కొందరు అడ్వాంటేజ్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని, అందుకే శాంతి భద్రతలను సరైన రీతిలో మానిటర్ చేయాలన్నారు.సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని అన్నారు. దశాబ్దం కాలం నుంచి ఇలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రియార్టీ ఇచ్చామని, దీనిలో భాగంగా ముడి చమురును స్టోరేజీని పెంచామన్నారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఆ ముగ్గురికి పోలీసు కస్టడీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 23: మొయినాబాద్ ఫామ్ హౌజ్ డ్రగ్స్ కేసులో రిమాండ్ లో ఉన్న కీలక సూత్రధారి మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి.. కాల్పుల ఘటనకు సంబంధించి అతనితో పాటు అరెస్ట్ అయిన రోహిత్ సోదరుడు పంజుగుల రితేష్ రెడ్, మరో నిందితుడు నమిత్ శర్మ లను మూడు రోజులపాటు పోలీస్ కస్టడీకి కోర్టు అనుమతించింది. కోర్టు ఆదేశాల ప్రకారం సోమవారం సాయంత్రం నుండి 26వ తేదీ సాయంత్రం వరకు నిందితులను చంచల్ గూడ జైలు నుండి అదుపులోకి తీసుకుని విచారించే అవకాశం ఉంది. డ్రగ్స్ మూలాలు.. కాల్పుల వ్యవహారం.. డ్రగ్స్ పార్టీ కారణాలపై రోహిత్ రెడ్డి నోరు విప్పితే అన్ని విషయాలు బయటకు రావొచ్చు.

## మాగంటి గోపినాథ్ కుటుంబంలో మరో విషాదం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 23: హైదరాబాద్లోని నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్ (ORR)పై నిన్న అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుమార్తెలు ప్రయాణిస్తున్న కారు బోల్తా పడింది. ఈ ఘటనలో పెద్ద కుమార్తె అక్షర పరిస్థితి అత్యంత విషమంగా ఉందని సమాచారం. రెండో కుమార్తె దిశర స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. ప్రస్తుతం బాధితులకు గచ్చిబౌలిలోని AIG ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు.

## బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

కోట్ల బ్యాంక్ ఫ్రాడ్, బంగారం స్మగ్లింగ్ వంటి సీబీఐ, ఈడీ కేసు ల్లో నిందితుడిగా ఉన్న ప్రేమ్ చంద్ గార్గ్ అనే వ్యక్తిని బియ్యం ఎగు మతులకు అడ్వైజర్గా ఎందుకు నియమించుకున్నారని హరీశ్‌రావు నిలదీశారు. ఆయన ఇచ్చిన తప్పుడు సలహాల వల్లే రాష్ట్ర ఖజానాకు భారీ గండి పడిందని ఆరోపించారు. పది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఫిలిప్పీన్స్‌కు ఎగుమతి చేస్తామని, ఇది ఒక అంతర్జా తీయ విజయం అని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం.. తీరా చూస్తే కేవలం 22,750 టన్నుల దగ్గరే ఎందుకు ఆగిపోయిందని ప్రశ్నిం చారు. ఏడాది కాలంగా సుమారు 7,500 టన్నుల బియ్యం కాకి నాడ పోర్టు )లోనే నిలిచిపోయి పురుగులు పడుతున్నాయని, దీనికి బాధ్యులు ఎవరని ఆయన అడిగారు. వాటాల బేరసారాలు కుదరక పోవడం వల్లే ఎగుమతులు ఆగిపోయాయని హరీశ్ రావు ఆరోపించా రు. కాంగ్రెస్ పాలన పారదర్శకంగా ఉంటే, తాము తప్పు చేయలేదని భావిస్తే.. ఈ కుంభకోణాలపై విచారణకు హౌజ్ కమిటీ వేయాలని, దీనిని తాము ఆధారాలతో సహా నిరూపిస్తామని సవాల్ విసిరా రు.హరీశ్ రావు ఆరోపణలను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇవన్నీ నిరాధారమైన ఆరోపణలని కొట్టిపారేశారు. హరీశ్ రావు సిఫార్సు చేసిన వారిని అడ్వైజర్లుగా పెట్టుకోలేదనే అక్కసుతోనే సభలో ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రేమ్ చంద్ గార్గ్కు ఫిలిప్పీన్స్ బియ్యం ఎగుమతులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఇది కేవలం తెలంగాణ ప్రభుత్వం, ఫిలిప్పీన్స్ ప్రభుత్వం మధ్య జరిగిన ఒప్పందమని స్పష్టం చేశారు. ఫిలిప్పీన్స్లో నెలకొన్న రాజకీయ సంక్షోభం వల్ల అక్కడ అన్ని రకాల దిగుమతులపై ఆంక్షలు విధించారని, అయితే కేవలం తెలంగాణ రైస్ ఇంపోర్టుకు మాత్రమే మినహాయింపు ఇచ్చారని తెలిపారు. కేవలం ఒక్క రేషన్ బియ్యం షిప్మెంట్ మాత్రమే కాకినాడలో ఆగిపోయిందని మంత్రి ఉత్తమ్ వివరణ ఇచ్చారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు ఏప్రిల్ 9లోగా చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక కార్యదర్శిపై చర్యలు కోరుతూ ఓ ఆరు నెలల క్రితం కోర్టు ను ఆశ్రయించారు. అనేక గడువుల తర్వాత గత గడువు సంద ర్భంగా న్యాయమూర్తి గారు ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శినీ వ్యక్తిగతంగా హాజరై కోర్టు ధిక్కార నేర ఆరోపణలపై వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశిస్తూ ఫాం వన్ జారీ చేస్తూ దాదాపు 644 కోర్టు ధిక్కార కేసులను ఈరోజుకి వాయిదా వేశారు. అయితే ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి మాత్రం సోమవారం నాడు కూడా కోర్టుకి హాజరు కాలేదు. కొంత మంది ప్రభుత్వ ప్రతినిధులు మాత్రం పే అండ్ అకౌంట్స్, ట్రెజరీ, అకవుట్టెంట్ జనరల్ ఆఫీసుల తరపున కోర్టుకి హాజరు అయ్యారు. కోర్టు ఆదేశాల అమలుకోసం గతంలో చాలా సార్లు విజయవంతంగా కోర్టు ద్వారా గడువులు పొందిన ప్రభుత్వ న్యాయవాది ఈరోజు కూ డా ఆర్థిక కార్యదర్శి కోసం వ్యక్తిగత హాజరు నుండి మినహాయింపు కోరుతూ అభ్యర్థించడంపై న్యాయమూర్తి గారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించాల్సిందిగా కోర్టు గత ఏడాది ఆదేశాలు ఇ చ్చింది. వాటిని ఇప్పటివరకూ పూర్తిగా ప్రభుత్వం అమలు పరచలే దు. కోర్టు ధిక్కార నేర ఆరోపణలపై నోటీసులు జారీ చేసికూడా ఆరు నెలలు దాటింది. ఈ కాలంలోనే పదుల సంఖ్యలో విశ్రాంత ఉద్యో గులు మరణించిన వార్తలు వచ్చాయి. వ్యక్తిగతంగా ఈరోజు హాజరు ఎట్టి పరిస్థితుల్లోనైనా కావాల్సిందిగా గత గడువు నాడు ఈ కోర్టు ఆదేశించింది. అయ్యినా కూడా తను హాజరు కాకపోవడం పట్ల ఉపేక్షించేది లేదు, అని న్యాయమూర్తి రాజేశ్వర రావు అన్నారు.

## ఐదు రోజులు యుద్ధానికి బ్రేక్

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో చర్చలు మంచి వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపిన ట్రంప్ తాత్కాలికంగా విరామం ప్రకటిస్తున్నట్టు చెప్పారు. సోమవారం ట్రుత్ సోషల్ పోస్ట్‌లో ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలపై దాడులు నిలిపి వేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. ట్రంప్ ప్రకటనతో మూడు వారాలకు పైగా ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలకు తెరపడే అవకాశముంది.హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచేందుకు ఇరాన్‌కు 48 గంటల సమయం ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్ యుద్ధంపై కీలక ప్రకటన చేశారు. మూడు వారాకులపైగా ఇరాన్ నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొన్న ట్రంప్.. తాత్కాలికంగా విరామం ప్రకటిస్తు న్నట్టు తెలిపారు. 'అమెరికా, ఇరాన్ మధ్య గత రెండు రోజులుగా మంచి వాతావరణంలో చర్చలు జరుగుతున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నా. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాల రక్షణ గురిం చీ చర్చలు జరుగుతున్నాయి. ఈ వారం మొత్తం ఇరుదేశాల మధ్య పలు అంశాల మీద లోతైన చర్చలు జరగనున్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య చర్చలు ఫలప్రదంగా సాగుతున్నందున.. ఇరాన్ పవర్ ప్లాంట్లు, ఇంధన వనరులపై ఐదు రోజుల పాటు ఎలాంటి సైనికి దాడులకు పాల్పడవద్దని మా యుద్ధ విభాగానికి ఆదేశాలిచ్చాను. ఈ విషయంపై ఆసక్తి చూపిస్తున్నందుకు మీ అందరికీ ధన్యవాదాలు' అని ట్రంప్ పేర్కొన్నారు.


## ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపన్ను చట్టం

న్యూఢిల్లీ: దేశంలో కొత్త ఆదాయ పన్ను చట్టం-2025ను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ కొత్త చట్టం ఏప్రిల్ 1నుంచి అమల్లోకి రానుంది. అయితే ఈ మార్పు గురించి ప్రస్తుత పన్ను రిటర్నుల ఫైలింగ్‌పై చెల్లింపుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టంచేశారు. ఈ ఏడాది ఫైలింగ్ ప్రక్రియ మొత్తం ఇప్పటికే అమల్లో ఉన్న 1961 చట్టం (1961 Act) ప్రకారమే కొనసాగుతుందని హామీ ఇచ్చారు.2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు ఆర్జించే ఆదాయానికి పాత చట్టం ప్రకారమే పన్నులు లెక్కించి, రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి సంపాదించే ఆదాయానికి మాత్రమే కొత్త చట్టం వర్తిస్తుందని నిపుణులు వివరించారు. ప్రభుత్వం ఈ మార్పును దశలవారీగా, స్పష్టమైన ప్రణాళికతో అమలు చేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు 'ఆదాయపు పన్ను నిబంధనలు-2026' ను నోటిఫై చేసింది.దీని ప్రకారం వేతన జీవులకు ఊరటనిచ్చే పలు మార్పులు చేశారు. ఇంటి అద్దె అలవెన్స్ మినహాయింపు పరిమితిని పెంచారు. 50 శాతం హెచ్ఆర్ఏ స్లాబులోకి మరిన్ని నగరాలను చేర్చారు. పిల్లల ఎడ్యుకేషన్ అలవెన్స్‌ను నెలకు రూ.3,000, హాస్టల్ అలవెన్స్‌ను నెలకు రూ.9,000 వరకు పెంచారు. అదే సమయంలో హెచ్ఆర్ఏ, ఇతర పన్ను తగ్గింపుల కోసం డాక్యుమెంటేషన్, డిక్లరేషన్ నిబంధనలను కఠినతరం చేశారు. ఈ కొత్త విధానంలో భాగంగా 'ఫైనాన్షియల్ ఇయర్', 'అసెస్‌మెంట్ ఇయర్' అనే పదాల స్థానంలో 'ట్యాక్స్ ఇయర్' అనే ఒకే పదాన్ని ప్రవేశపెట్టనున్నారు.ఐటీ రిటర్న్‌ల ఫైలింగ్‌ను సులభతరం చేసేందుకు పన్ను ఫారమ్‌లను కూడా పూర్తిగా మార్చి, కొత్త నంబర్లను కేటాయించనున్నారు. దీనివల్ల ఫైలింగ్ ప్రక్రియలో స్పష్టత పెరిగి, సందిగ్ధత తగ్గుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.




# భగత్ సింగ్ చేసిన సేవలు మరువలేనివి

## మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్



సికింద్రాబాద్, మార్చి 23(వార్త వేదిక సూర్య)
శతాబ్దాల బానిసత్వాన్ని ఎదిరించిన విప్లవ వీరుడు.. తన ప్రాణాన్ని దేశం కోసం తృణప్రాయంగా అర్పించిన అమరవీరుడు భగత్ సింగ్ అని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఆదయానగర్ గ్యాస్మండి టీం నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై ఆయనా చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసి ప్రాణత్యాగం చేసిన మహనీయులు మనుషులను చంపగలరెమో కాని, వారి ఆదర్శాలను మాత్రం కాదు భారతమాత ముద్దు బిడ్డ అని పేర్కొన్నారు. అనంతరం బ్లడ్ డొనేషన్ క్యాంప్ కార్యాలయంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు



## మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ హౌస్ అరెస్ట్

సికింద్రాబాద్, మార్చి 23(వార్త వేదిక సూర్య)
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అరాచక పాలన నిలదీసేందుకు ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రభుత్వం సిగ్గు చేటని మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మండిపడ్డారు. అక్రమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నర సంవత్సరం ఆయనా కూడా ఎ యొక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యమా లేకుంటే ప్రతిపక్ష నాయకులను ప్రశ్నించే హక్కు లేదా అని పేర్కొన్నారు?

## భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఆశయాల సాధనకు కోసం విద్యార్థులు, యువకులు పాటుపడాలి

**డి వై ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్**
**ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటి శంకర్**




నల్లగొండ బ్యూరో, మార్చి 23 (వార్తా వేదిక సూర్య)
భారత విద్యార్థి ఫెడరేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డి వై ఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గల్లి స్థాయిలో కూడా త్యాగాలు చేయని వారిని డిల్లీ స్థాయి లో ప్రచారం చేస్తున్నాయి తప్ప. భగత్ సింగ్ రాజ్ గురు,సుఖ్ దేవ్ ల త్యాగాలను ప్రచారం చేయడానికి జంకుతున్నాయి. చదువు కునే నేటి, విద్యార్థులు యువకులు ఆవిధంగా కృష్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారుపాక కిరణ్,మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు అఖిల్ కరెం రవి వినోద్,అదిల్ తదితరులు పాల్గొన్నారు.

## భారతమాత ముద్దుబిడ్డ స్వాతంత్ర్య సమరయోధుడు షహిద్ భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలి

**DYFI జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ**

**కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు**


చౌటుప్పల్ మార్చి 23 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ మండలంలోని జైకేసారం గ్రామం లో భగత్ సింగ్ 95 వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నివాళులు అర్పించి పుష్ప గుచ్చలు అందించారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరు కిష్టయ్య, సిపిఎం పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాస్ నరేష్, డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు పాలమాకుల రాకేష్ వనం విజయ్ కుమార్ నాయకులు మాడగొని మారయ్య, బొడిగె సైదులు, రాగిరు అనీష్, రుద్రగోని మధు, పొట్ట సుందర్, రాగిరు నవీన్, నక్క అనిల్,మాదగోని లింగయ్య, పొట్ట వెంకటయ్య, పల్లె బక్కయ్య,మాదగోని లింగస్వామి,గంట సాయి,నూనె రాము, దొడ్డి మల్లేష్,డబ్బాటి సన్నీ, ఆడెపు కార్తీక్,దొడ్డి శివ,అలకుంట్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనను ప్రశ్నిస్తే అరెస్టులా?

## - బిజెపి నేత నిరుడు శేఖర్ ముదిరాజ్ ధ్వజం





మైలర్ దేవ్ పల్లి, 23 ( వార్త వేదిక సూర్య ) :
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుస రిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావునేతృత్వంలో తలపెట్టిన 'అసెంబ్లీ ముట్టడి'ని అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమని రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు, కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఉదయం పోలీసులు శేఖర్ ముదిరాజ్ ని ఆయన నివాసంలోనే గృహ నిర్బంధం (హౌస్ అరెస్ట్) చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం పోలీసు బలగాలతో అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల బతుకులను ఆగం చేస్తూ, కమీషన్ల కోసం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని ఆరోపించారు.అరెస్టులు, గృహ నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని, ప్రజల పక్షాన బిజెపి పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ అణచివేత ధోరణిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ప్రశ్నిస్తే అరెస్టులా? కాంగ్రెస్ సర్కార్‌పై రాజేంద్రనగర్ బిజెపి నిప్పులు





**అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా తోకల శ్రీనివాస్ రెడ్డి హౌస్ అరెస్ట్**

**420 హామీలతో ప్రజలను వంచించిన హస్తం పార్టీ: బిజెపి ఆగ్రహం**

**అరెస్టులకు భయపడం.. ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటాం!**

మైలర్ దేవ్ పల్లి, మార్చి 23 ( వార్త వేదిక సూర్య ) :
రాష్ట్రంలోని అవినీతి, అరాచక పాలనను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ పిలుపునిచ్చిన 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు బలవంతంగా గృహ నిర్బంధం చేశారు. పార్టీ శ్రేణులతో కలిసి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతుండగా, పోలీసులు ఆయన నివాసం వద్ద అడ్డుకున్నారు. ఈ చర్యను నిరసిస్తూ బిజెపి నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా గృహ నిర్బంధంలో ఉన్న తోకల శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల సమయంలో సాధ్యం కాని '420 వాగ్దానాలు', అమలుకు నోచుకోని గ్యారెంటీలతో ప్రజలను నమ్మించి వంచించారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.

ప్రజలు అన్ని గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని కాంగ్రెస్ ప్రభుత్వం, అరెస్టులతో గొంతు నొక్కాలని చూడటం వారి చేతగానితనానికి నిదర్శనమని శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ప్రజల సమస్యలకు జవాబులు లేకనే హౌస్ అరెస్టులకు పాల్పడుతున్నారు. ఇలాంటి బెదిరింపులకు బిజెపి భయపడదు. ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తాం అని స్పష్టం చేశారు.

# ప్రజారోగ్యమే లక్ష్యం..



**అత్తాపూర్ సర్కిల్‌లో 'జీవీపీ'ల తొలగింపు**

**- రంగంలోకి దిగిన డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య బృందం**

**- విజ్ఞాన్ కళాశాల వద్ద చెత్త నిల్వ కేంద్రం క్లీన్**

**- ఈ నెల 28 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్**

మైలర్ దేవ్ పల్లి, మార్చి 23 ( వార్త వేదిక సూర్య ) :
నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా, ప్రజారోగ్యాన్ని కాపాడటమే ధ్యేయంగా జీహెచ్ఎంసీ అత్తాపూర్ సర్కిల్ అధికారులు నడుం బిగించారు. అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య నేతృత్వంలో సోమవారం హైదరగూడ వార్డులోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ ను పూర్తిస్థాయిలో తొలగించి, ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బంది, ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు మరియు కో-ఆర్డినేటర్లతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, నేరుగా జీహెచ్ఎంసీ శాట్ ఆటోలకే అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా చెత్తను ఆటోలకు ఇవ్వని ఇళ్లను గుర్తించి, అధికారులు స్వయంగా వారి వద్దకు వెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చారు. సర్కిల్-20 పరిధిలోని అన్ని వార్డుల్లో ఈ పారిశుద్ధ్య డ్రైవ్ ఈ నెల 23 నుండి 28వ తేదీ వరకు నిరంతరాయంగా కొనసాగుతుందని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. సోమవారం అత్తాపూర్ పిల్లర్ నం. 137, సులేమాన్ నగర్ హనుమాన్ ఆలయం, శాస్త్రిపురం బస్ స్టాప్, కట్టేదాన్ ఎమ్మెల్యే హౌస్, మైలార్‌దేవపల్లి గగన్‌పహాడ్ వంటి ప్రధాన ప్రాంతాల్లో చెత్త నిల్వలను తొలగించి, బ్లీచింగ్ చల్లారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ.. ప్రతి కుటుంబం తమ బాధ్యతగా భావించి ఇంటి వద్దే తడి-పొడి చెత్తను వేరు చేసి ఆటోలకు ఇవ్వాలన్నారు. రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ తిరుపతి, ఏఈ ఆశిష్ పాల్గొన్నారు



## అత్తాపూర్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి ఉక్కుపాదం: ఐదు భవనాలపై కఠిన చర్యలు

మైలర్ దేవ్ పల్లి, మర్చి 23 ( వార్త వేడిక సూర్య ) :
హైదరాబాద్‌లోని అత్తాపూర్ సర్కిల్--20 పరిధిలో అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం సమరశంఖం పూరించింది. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా చేపట్టిన కట్టడాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. సోమవారం పరమారెడ్డి హిల్స్ ఫేజ్--×× ప్రాంతంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య నేతృత్వంలో నిర్వహించిన తనిఖీల్లో ఐదు ప్రధాన ఆస్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్లాట్ నం. 12లో రషీద్ నుస్రత్ అనుమతించిన అంతస్తుల కంటే అదనంగా మరో అంతస్తు నిర్మించడంతో పాటు సెట్‌బ్యాక్ నిబంధనలు ఉల్లంఘించడంతో ఆ భాగాన్ని కూల్చివేశారు. ప్లాట్ నం. 32లో మొహమ్మద్ అస్రిఫ్ చేపట్టిన అనధికార సెల్లార్, నాలుగో అంతస్తును కూడా నేలమట్టం చేశారు. అదేవిధంగా, ప్లాట్ నం. 57లో వికార్ తయ్యబా నిర్మించిన పెంట్ హౌస్, సెల్లార్ నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో భవనాన్ని సీలు చేశారు. ప్లాట్ నం. 6లో షుజాయుద్దిన్ అహ్మద్ అనుమతి లేకుండా కట్టిన మూడో అంతస్తు, పెంట్ హౌస్‌లపై డెమోలిషన్ చర్యలు తీసుకున్నారు. ప్లాట్ నం. 42లో మొహమ్మద్ జఫరుద్దిన్ నిబంధనలు అతిక్రమించి కట్టిన రెండు అంతస్తులను గుర్తించి భవనాన్ని సీజ్ చేశారు. సెక్షన్ 461(1) ప్రకారం చర్యలు: ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ చట్టం, 1955లోని సెక్షన్ 461(1) ప్రకారం ఈ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. భవన యజమానులు తప్పనిసరిగా టౌన్ ప్లానింగ్ నిబంధనలు పాటించాలని, లేనిపక్షం కఠిన చర్యలు తప్పవని సూచించారు.

## మదర్ తెరిసా హోం లో అన్నదాన కార్యక్రమం

నల్లగొండ బ్యూరో, మార్చి 23 (వార్తా వేదిక సూర్య )



నల్లగొండ క్రాంతి నగర్ కు చెందిన పాణెం వెంకట్రావు కుమార్తె సరళ రాణి కరోనా కారణంతో గుండెపోటుతో చనిపోయి మూడవ వర్ధంతి సందర్భంగా మదర్ తెరిసా హోం లో ఆమె జ్ఞాపకార్థం వృద్ధులకు, దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఆమె జ్ఞాపకార్థం అన్నదానం చేయడం అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టి ముక్కుల శ్యాంసుందర్, మదర్ తెరిసా హోమ్ సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రిలే నిరాహార దీక్షలకు చేనేత కార్మికులు కదలి రావాలి

**చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు గోశిక స్వామి**

చౌటుప్పల్ మార్చి 23 వార్తా వేదిక సూర్య



చేనేత పరిశ్రమ చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మార్చి 25వ హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరిగే రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు స్వామి కోరారు. సోమవారం చౌటుప్పల్ చేనేత సహకార సంఘంలో రాష్ట్ర నాయకత్వంతో కరపత్రాలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా గోశిక స్వామి మాట్లాడుతూ హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరిగే చేనేత రిలే నిరాహార దీక్షకు చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ రిలే నిరాహార దీక్షను జయప్రదం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వనం శాంతి కుమార్ కార్యదర్శి ముషం నరహరి యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత కార్మిక సంఘం నాయకులు గుర్రం నరసింహ సహాయ కార్యదర్శి కందగట్ల ఆనంద్ కటబత్తిని భీమయ్య నాయకులు కందగట్ల కిషన్ సుంకి రవి కర్నాటి జనార్ధన్ శ్రీశైలం జెల్ల శ్రీనివాసులు కడవెరి శంకరయ్య మిర్యాల సత్తయ్య గోశిక అంజయ్య వెంకటేశం పురుషోత్తం లక్ష్మయ్య పూర్ణచందర్ గుర్రం కృష్ణ పాండురంగం రుద్ర యాదగిరి భక్తుల గణేష్, రాపోలు లక్ష్మీనారాయణ వనం వైకుంఠం తదితరులు పాల్గొన్నారు

సంపుటి 1 సంచిక 297 వార్త వేదిక సూర్య హైదరాబాద్ మంగళవారం, మార్చి 24, 2026

# ప్రజా సమస్యలపై పోరాడుతా

## అమ్ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు యార శ్రీను

నల్లగొండ బ్యూరో, మార్చి 23 (వార్తా వేదిక సూర్య )

రాష్ట్ర ప్రభుత్వం అవాలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ, జిల్లా వ్యాప్తంగాపార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమ్ఆద్మీపార్టీజిల్లా అధ్యక్షుడు యార శ్రీను పేర్కొన్నారు. నల్లగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించిన ఆ పార్టీ తెలంగాణాఇంచార్జి ప్రియాంక కాక్కర్ కి , రాష్ట్ర కన్వీనర్హేమాజిల్లోకి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాముగౌడ్ కి, జనరల్ సెక్రటరీ అన్సారీ కి ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు. తనకిచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యల పైన పోరాడుతానని పేర్కొన్నారు. అదేవిధంగా పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలను భాగ్యస్వామ్యం చేస్తానని తనపై ఉంచిన నమ్మకాన్నినిరంతరం ప్రజల పక్షాన నిలబడతానని అన్నారు. అదేవిధంగా తమ ఎన్నికకు సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.









# సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటమే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి

నల్లగొండ బ్యూరో, మార్చి 23 (వార్తా వేదిక సూర్య )

బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ దేవ్ ల ఆశయ సాధన లో, యువత ముందు ఉండడమే ఘనమైన నివాళి అని. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య, సహాయ కార్యదర్శి అవుట రవీందర్ అన్నారు.

సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో నెహ్రూగంజ్ అమాలి యూనియన్ కార్యాలయం దగ్గర షహీద్ భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖదేవ్ 95 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ ప్రాణాలను దేశం కోసం తృణ ప్రాయంగా అర్పించిన రోజు అని అన్నారు. అంతరాలు, వివక్షతలు లేని,శ్రమ దోపిడీ లేని సమ సమాజం కావాలని పోరాడి ఉరికొయ్యలకు ఊయల లూగిన విప్లవ వీర కిశోరాలు , నిజమైన దేశభక్తులు భగత్ సింగ్, రాజ్ గురు , సుఖదేవ్ లు అని కొనియాడారు. ఏదైనా నమ్మే ముందు దానిని ప్రశ్నించాలని, విచక్షణ తో ఆలోచించడం ముఖ్యమని, మతం అనేది మనిషి బలహీనతకు సంకేతం అని, మనుషులను విడదీసే వ్యవస్థను భగత్ సింగ్ తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు. నిజమైన స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలకులు వెళ్ళిపోవడం కాదు, సామాన్యుడు, కార్మికుడు, రైతు ప్రతి ఒక్కరూ దోపిడీకి గురికాకుండా జీవించగలగడం అని నమ్మిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. వారి ఆశయాల కొనసాగింపులో పనిచేద్దాం. ప్రజలను దోపిడీ చేస్తున్న పాలకుల విధానాలపై పోరాడుదామని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. వారి స్ఫూర్తితో నేడు అమెరికన్ సామ్రాజ్యవాదం కు వ్యతిరేకంగా యుద్ధాలు వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో యువతను కదిలించి ఉద్యమాలకు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు సలివోజు సైదాచారి హమాలీ యూనియన్ అధ్యక్షుడు ఆవురేష్ మారయ్య కార్యదర్శి లక్ష్మీపతి సభ్యులు వీరబాబు, దూదిమెట్ల వెంకన్న జగదీష్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవుల వర్ధంతి



నల్గొండ టౌన్ మార్చి 23 /వార్తా వేదిక సూర్య/

ఈరోజు గాంధీభవన్లో దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి, చిన్న వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన మహనీయులు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవుల వర్ధంతి సందర్భంగా వారి పోరాటాలు, త్యాగాలను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గౌరవ శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణక్క గారితో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన□□...గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం గ్రీవెన్స్ డే నిర్వహించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ .

నల్గొండ టౌన్ మార్చ్ 23 /వార్త వేదిక సూర్య/



జిల్లా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం లక్ష్యంగా నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ రోజు గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది ప్రజలు తమ వ్యక్తిగత,ఆర్థిక,భూ సంబంధిత సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రతి ఒక్కరి ఫిర్యాదును విని, సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఎలాంటి సమస్య ఉన్నా ప్రజలు భయపడకుండా పోలీస్ శాఖను సంప్రదించాలని తెలిపారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులను నమోదు చేసి, వాటి పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ అధికారులకు సూచనలు జారీ చేయడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత మరియు వేగం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ పేర్కొన్నారు.

# బ్రిటిష్ తెల్ల దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన విప్లవకారులు భగత్ సింగ్ రాజ్ గురు సుక్ దేవ్

## - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ

భువనగిరి 23 వార్తా వేదిక సూర్య

బ్రిటిష్ తెల్లదొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన విప్లకారుడు భగత్ సింగ్ అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ

బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నాడు సామ్రాజ్యవాదం పెరుగుతున్న తరుణంలో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అతి చిన్న వయసులో ప్రాణాలు అర్పించిన గొప్ప విప్లవ వీరులని కొనియాడారు.

ప్రస్తుతం అమెరికా ఇరాన్ ఇజ్రాయిల్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధానికి కారణం అమెరికన్ సామ్రాజ్యవాదం అని నాడు స్వాతంత్ర ఉద్యమం నుండి సామ్రాజ్యవాదం మరింత పెరుగుతూ వచ్చిందని దానికి వ్యతిరేకంగా పోరాడి అనేకమంది అమరవీరులు బలి అయ్యారని వారి ఆశయ సాధన కోసం కార్మిక కర్షకుల పోరాటాలు ఉధృతం చేయాలని ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్రంలో బిజెపి మహనీయుల జీవిత చరిత్రలను వక్రీకరించి లౌకిక దేశంగా ఉన్న భారతదేశాన్ని కులం పేరుతో మతం పేరుతో విడదీసి కార్మికుల మధ్య చీలికలు తీసుకురావాలని కుట్ర. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పరిశ్రమలకు బడ్జెట్లు ప్రవేశపెట్టిన ఆవిడ దూరంలో ఉందని వారన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిఐటియు పట్టణ కన్వీనర్ గంధముల మాతయ్య మున్సిపల్ నాయకులు రామచందర్ ఆడెపు వెంకటేష్ దాసరి నరసింహ గాయపాక స్వామి కొమ్ము వరమ్మ సత్తెమ్మ మంజుల ఉప్పు కుమారి భాగ్యమ్మ లక్ష్మమ్మ సునీత తదితరులు పాల్గొన్నారు

# ఫ్రెండ్లీ పోలీసింగ్- నమ్మకానికి నాంది

## రాష్ట్ర పోలీస్ ఫిర్యాదుల అథారిటీ సభ్యులు డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

నల్లగొండ బ్యూరో, మార్చి 23 (వార్తా వేదిక సూర్య )



ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్త వలన పోలీసుల పట్ల ప్రజలకు ఎంతో నమ్మకం, విశ్వాసం ఏర్పడిందని.ప్రజలకు, పోలీసులకు మధ్య సతసంబంధాలు ఏర్పడ్డాయని, రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు డాక్టర్లు వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక ఆర్యవైశ్య సంఘ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులంటే భయము, దూరం అనే భావన పోయిందని, అనేక సందర్భాల్లో జరిగే అసాంఘిక కార్యక్రమాలు గాని నేరాలు గాని ప్రజలు ధైర్యంగా పోలీసులకు చెప్పుకునే అవకాశం కలిగిందని తద్వారా అనేక సమస్యలు పరిష్కారమవుతున్నాయని, సమాజంలో శాంతి, భద్రతలు నెలకొల్పబడుతున్నాయని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విజయవంతం కావాలంటే కేవలం పోలీసులే కాదు ప్రజలు కూడా సహకరించాలి అన్నారు. చట్టాన్ని గౌరవించడంతో పాటు సమాజ శాంతి మరియు భద్రత కోసం పనిచేయడం మనందరి బాధ్యత అని తెలిపారు. పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ పరిధిలోని అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడంలో రాష్ట్ర పోలీస్ ఫిర్యాదుల అథారిటీ కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు అన్నారు. పరిపాలనలో పారదర్శకత కొరకు ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహనను పెంచుకోవాలని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు అవినీతిరహితంగా అమలు కావాలంటే చట్టాలపై అవగాహన అవసరం అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు మేధావులు విద్యావేత్తలు ఉద్యోగస్తులు ఎన్జీవో సంస్థలు మీడియా ప్రజలకు అవగాహన పెంచడంలో ముందు వరసలో ఉండవలసిన అవసరం ఉందని, ప్రతి సామాన్యుడికి అధికారులు జవాబుదారీతనముతో ఉన్నప్పుడే అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా సామ్రాజవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి



## సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ బ్యూరో, మార్చి 23 (వార్తా వేదిక సూర్య )

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్ ల వర్ధంతి స్థానిక దొడ్డి కొమురయ్య భవనంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ..భగత్ సింగ్ చూపించిన ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమనిన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సామ్రాజ్యవాద ధోరణులు, ముఖ్యంగా అమెరికా ఆధిపత్య విధానాలు అభివృద్ధి చెందుతున్న దేశాలపై ప్రభావం చూపుతున్నాయన్నారు. యుద్ధాల వల్ల అమాయక ప్రజల ప్రాణాలు బలౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా తమ ఆధిపత్యాన్ని విస్తరించేందుకు యుద్ధాలను ప్రోత్సహించడం వల్ల ప్రపంచ శాంతికి భంగం కలుగుతోందని విమర్శించారు. యుద్ధం వల్ల అభివృద్ధి కంటే విధ్వంసమే ఎక్కువగా జరుగుతుందని, పేద ప్రజలే ఎక్కువగా నష్టపోతారని తెలిపారు. దేశాల మధ్య సమస్యలను చర్చలు, రాజదౌత్య మార్గాల్లో పరిష్కరించుకోవాలి, హింసకు బదులుగా శాంతి మార్గాన్ని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా దేశంలో మతోన్మాద శక్తులు పెరుగుతున్నాయని, ఇవి ప్రజల మధ్య విభేదాలను రెచ్చగొట్టి సామాజిక ఐక్యతను దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం పరిచారు . మతం పేరుతో బిజెపి ప్రభుత్వం రాజకీయాలు నడపడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమనిన్నారు. మతోన్మాదం వల్ల దేశ అభివృద్ధి దెబ్బతింటుందని, సామాన్య ప్రజలే నష్టపోతారని తెలిపారు. ప్రతి పౌరుడు లౌకికవాద విలువలను కాపాడాలని, పరస్పర గౌరవంతో జీవించాలనిన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి , అమెరికా సామ్రాజవాదానికి వ్యతిరేకంగా యువత ,ప్రజలు పోరాడాలి సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, ప్రభావతి, చిన్న పాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పీ నర్సిరెడ్డి, దణ్ణంపల్లి సత్తయ్య, మల్లం మహేష్, నల్ప రాజు సైదులు, ఖమ్మంపాటి శంకర్, ఆకారపు నరేష్, మన్నెం బిక్షం, తుమ్మల పద్మ, రవీందర్, పూల సత్యనారాయణ, మట్టయ్య, యాదగిరి, సాదక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి పశువుల సంతలో పశువులకి డ ప్రజలకి కనీస వసతుల కల్పించాలి

## జనసేన పార్టీ నాయకులు భావడ్ల సాయి.

దేవరకొండ మార్చి 23 ( వార్తా వేదిక సూర్య):-




తెలంగాణలోనే పేరుగాంచిన కొండమల్లేపల్లి పశువుల సంతలో కనీస సౌకర్యాలు కరువయ్యాయని జనసేన పార్టీ నాయకులు సోమవారం నాడు ఎంపీడివో కి వినతి పత్రం అందించారు. ప్రభుత్వానికి భారీ ఆదాయం వస్తున్నా రైతులకు మరియు మూగజీవాలకు ఇబ్బందులు కలగడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాళ్లు రైతుల పక్షాన మాట్లాడుతూ ప్రధాన డిమాండ్లు కోరారు

నీటి సదుపాయం రైతుల దాహం తీర్చడానికి తాగునీరు పశువుల కోసం తగినన్ని నీటి తొట్టెలను వెంటనే ఏర్పాటు చేయాలి. దొంగతనాలు అరికట్టేందుకు సంత ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక సిబ్బందిని నియమించాలి. నీడ పారిశుధ్యం ఎండ వానల నుండి రక్షణగా షెడ్లు నిర్మించి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలి. అక్రమ వసూళ్లు పశువుల అమ్మకంలో □1500 వరకు వసూలు చేస్తున్న ఫీజును □300 - □400 కు తగ్గించి రైతులకు వెసులుబాటు కల్పించాలి.వీటిపై స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కొండమల్లేపల్లి మండల జనసేన పార్టీ నాయకులు ఎంపీడీవో నీ గ్రామ సర్పంచిని. మరియు పంచాయతీ కార్యదర్శి డాకునాయక్ ని కోరారు. ఈ కార్యక్రమంలో బావండ్ల సాయి,దండు రవి కుమార్,వస్కూల పర్వతాలు,కాటం కిరణ్ కుమార్,బోడ క్రిష్ణ యాదవ్ తదితరులు , పాల్గొనడం జరిగింది

# గ్రామపంచాయతీ ఆస్తుల అమ్మకాని నిరసనగా ఉపసర్పంచ్ ధర్నా

నల్గొండ టౌన్ మార్చి 23 /వార్తా వేదిక సూర్య/




శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామనికి చెందిన వ్యక్తి యానాల సంజీవ రెడ్డి వారి తండ్రి జ్ఞాపకార్థం 5 గుంటల స్థలం గ్రామపంచాయతీ భవన నిర్మాణం నకు ఉచితంగా ఇవ్వడం జరిగింది. అయితే అట్టి స్థలంను గ్రామం లోని సర్పంచ్ , భర్త,మరి కొంత మంది కలిసి వారికీ నచ్చిన వారికి తక్కువ ధరకు ఎవరికీ తెలవకుండా విక్రయుంచారని తెలుస్తుంది. అట్టి డబ్బులతో వేరే దగ్గర స్థలం కొన్నట్టు తెలిసింది. అందుకు నిరసనగా ఊట్కూర్ గ్రామపంచాయతీకి ఉపసర్పంచ్ రంగు రాములు గారు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కి తాళం వేసి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా ఉపసర్పంచ్ రాములు మాట్లాడుతూ పంచాయతీ చెందిన ఆస్తులను అమ్మేటప్పుడు గ్రామపంచాయతీ పాలకవర్గానికి మరియు ఎంపీడీవో గారికి ఎంపీఓ గారికి తెలియపరచి కార్యదర్శి ద్వారా ప్రకటన ఇచ్చి తర్వాత అమ్మాల్సి ఉండగా ఏకపక్ష నిర్ణయంతో గ్రామపంచాయతీ ఆస్తులు అమ్మడం సరైన పద్ధతి కాదని, వెంటనే అధికారులు జోక్యం చేసుకొని ఆస్తులు అమ్మకాన్ని నిలిపివేయాలని కోరారు. ఉపసర్పంచ్ నైనా తనకు కూడా సమాచారం ఇవ్వకపోవడం లో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి కప్పల వెంకన్న యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల సాయి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దేవన బోయిన సైదులు నాయకులు బొమ్మగాని బాలరాజ్ గౌడ్, రంగు గణేష్ తదితరులు ఉన్నారు.

# 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లేశ్వరి అశోక్ చంద్ర దంపతుల కు ఘనసన్మానం

## ఏ సమస్య ఉన్న వెంటనే పరిష్కరిస్తా

## 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లేశ్వరి


అశోక్ చంద్ర

నల్లగొండ బ్యూరో, మార్చి 23 (వార్తా వేదిక సూర్య )



నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని అద్దంకి బైపాస్ రోడ్ లో ఉన్న ఎఫ్ సి ఐ కాలనీ లో 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లేశ్వరి అశోక్ లు పర్యటించి, పలు సమస్యల ను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నీటి సమస్య, పరిశుద్ధ సమస్య, వీధిలైట్లు, బోరు సమస్య లను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఏ సమస్య ఉన్న వెంటనే పరిష్కరిస్తానమని కార్పొరేటర్ పేర్ల మల్లేశ్వరి అశోక్ లు హామీ ఇచ్చారు. అనంతరం పేర్ల మల్లేశ్వరి అశోక్ లను కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ సి ఐ కాలనీ అధ్యక్షుడు పూలగాని మల్లయ్య, మల్లికంటి సంతోష్, రామచంద్రం, సత్తయ్య, వెంకన్న,క్షత్రియ, కారింగు వెంకటేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంపుటి 1 సంచిక 297 **వార్త వేదిక సూర్య** హైదరాబాద్ మంగళవారం, మార్చి 24, 2026



**చౌటుప్పల్, నారాయణపురం**

# బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

**విద్యార్థులకు ఇచ్చినహమీలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం.**

**-విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు**



దేవరకొండ మార్చి 23( వార్త వేదిక సూర్య ):-

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్లో విద్యారంగంకు తీవ్ర అన్యాయం జరిగింది అని బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ కేవలం అంకెల గారడీ మాత్రమేనని ఆయన అన్నారు.రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన 8.22శాతం మాత్రమే అని ఆయన అన్నారు.కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో మొదటి బడ్జెట్లో 15శాతం కేటాయింపు చేస్తామని ఇచ్చిన హామీ నీ పూర్తిగా ఈ బడ్జెట్లో కూడా విస్మరించింది అని ఆయన తెలిపారు.విద్య రంగానికి కనీసం 10 శాతానికి కూడా కేటాయించక పోవడం దారుణం అని ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన అన్నారు.బడ్జెట్లో 100 కోట్లు రెనోవేషన్ కోసం కేటాయింపు చేశారు అని 100 కోట్లతో హస్టల్స్ ఎలా బాగుపడతాయని ఆయన అడిగారు.గురుకుల అద్దె భవనాలు, కెజిబివిలు అదనపు బిల్డింగ్స్, సంక్షేమ వసతిగృహాల మౌలిక సదుపాయాలు ఈ అంశాలపై సరైన ప్రస్తావన లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. విద్య రంగానికి బడ్జెట్ పెంచాలని గత బడ్జెట్ కు ఈ బడ్జెట్ కు పెంచినట్లు కనిపించేది కానీ విద్యకు తీవ్ర మెండిచెయ్యి చుపారని అని అన్నారు.ఉన్నత విద్యపై సవతి తల్లి ప్రేమ కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తోంది అని ఆయన అన్నారు.

బడ్జెట్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలపై ప్రభుత్వం 4,343కోట్లు కేటాయింపు చేస్తామని చెప్పారు కానీ గత బకాయిలు భారీగా పేరుకుపోయిన వాటి గురించి ప్రస్తావన లేదు.ఈ సంవత్సరం ఫీజులు మళ్ళీ అదనంగా ఉ ంటాయి.సుమారు రూ. 9,500 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినా, వాటి చెల్లింపుపై స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని ఆయన అన్నారు.బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన నియామకాల సంఖ్యలు వాస్తవానికి గతంలో ప్రారంభమైన ప్రక్రియలే తప్ప కొత్త అవకాశాలు కావని స్పష్టం చేసింది. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 30శాతం నిధుల కేటాయింపులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల తక్షణ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఇప్పటికైనా మాటలకే పరిమితం కాకుండా, విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, మండల అధ్యక్షులు పాత్లవత్ లక్ష్మణ్, కౌన్సిలర్ పొట్ట మధు, జమీర్ బాబా, మైనంపల్లి ప్రవీణ్, చాట్ల ప్రశాంత్, ఎర్ర విజయ్, బత్తుల ఆంజనేయులు, వెంకట్,అంజి,రమేష్, తదితరులు పాల్గొన్నారు



# భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగిస్తాము

**భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి**

**భగత్ సింగ్ జయంతి వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి**

**భగత్ సింగ్, రాజ్ గురు ,సుఖ్ దేవ్ స్ఫూర్తితో అసమానతలు లేని సమాజ నిర్మాణానికై ముందుకు సాగుదాం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు**

దేవరకొండ మార్చ్ 23 (వార్త వేదిక సూర్య ):-

ఏఐఎస్ఎఫ్ - ఏఐవైఎఫ్- ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువకిశోరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ ల 95వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏషామోని మల్లేష్ మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పల్లె చైతన్య, కొమ్ము భాను,ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులు జువ్వ కొండల్, గోరటి శ్రీను,ఆర్ కిరణ్,పి శ్రీకాంత్,కె శివ,ఎస్ చరణ్,కె ప్రణేష్,ఆర్ శ్రీశాంత్,ఆర్ శివాజీ,ఎం తరుణ్ తదితరులు పాల్గొన్నారు

# నూతన పట్టు వస్త్ర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు

దేవరకొండ మార్చి 23 ( వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ సంతోషమాత కాలనీలో పొట్ట శ్రీను ఈశ్వరమ్మ కుమార్తెలు యోగిత శృతి సారీ మహోత్సవ కార్యక్రమంలో హాజరైన దేవరకొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పొట్ట మురళి వీరమోని అంజి గౌడ్ ముత్యాల రవి పొట్ట మధు హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోతేం సహదేవులు అందుగుల సైదులు ఎర్ర యాదగిరి కొమ్ము ఉదయ్ చాట్ల ప్రశాంత్ రమణ పల్లి వెంకటయ్య నరసింహ శేఖర్ పెద్దులు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ పట్టణంలో వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహం ఏర్పాటు చేయాలి

**బిబి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు**

చౌటుప్పల్ మార్చ్ 23 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ పట్టణంలో బాలురహకళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రజావాణిలో చౌటుప్పల్ పట్టణంలో వెనుకబడిన తరగతుల బాలుర కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్ తో కలిసి వినతిపత్రం ఇవ్వడం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ హైదరాబాద్ అతి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ పట్టణంలో కళాశాల వసతి గృహం లేక విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి, చౌటుప్పల్ పట్టణంలో పది నుండి 12 డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఉన్నాయి మారుమూల గ్రామాల నుండి



విద్యార్థులు రోజు మూడు వేల నుండి 5000 మంది విద్యార్థులు చదువుకోవడానికి చౌటుప్పల్ పట్టణానికి వస్తుంటారు గ్రామాల నుండి సరైన బస్సు సౌకర్యం లేక విద్యార్థుల సమయానికి కళాశాలలకు చేరుకునే పరిస్థితి లేదు,కళాశాల వసతిగృహ ఉంటే విద్యార్థులు చదువులు అభ్యసించడం జరుగుతా ఉన్నది కావున ప్రభుత్వం వెంటనే స్పందించి చౌటుప్పల్ పట్టణంలో కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేశారు.

# భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవం

**-టోర్నమెంట్ లో పాల్గొన్న కౌన్సిలర్లు, అలె చిరంజీవి, బత్తుల.జయమ్మ దాసు**

చౌటుప్పల్ మార్చి 23 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల్ ప్రాంతంలో గత వారం రోజుల నుండి భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ జరిగింది.ఈ టోర్నమెంట్ లో దాదాపు 13 గ్రామాల నుండి పాల్గొనడం జరిగింది.భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఫైనల్ నిర్వహించారు. ముఖ్య అతిదులుగా బత్తుల.జయమ్మ దాసు, అలె.చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఎల్లపుడు ముందుండాలి చెడు వ్యాసనాలకు, ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడొద్దు అని సూచించారు. ఈ టోర్నమెంట్ లో మొదటి విజేతగా రంగారెడ్డి మల్కాపురం, రెండో విజేతగా శ్రీకాంత్ తంగడపల్లి బహుమతులు పొందారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మున్సిపల్ నాయకులు బండారి. నరసింహ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బోయ.లింగస్వామి, భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ తూర్పునూరు మల్లేష్ గౌడ్ నక్క లింగస్వామి లగోని లింగస్వామి రొట్ట అనిల్ కుమార్ రాజ్ పెరియర్ బోయ అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# యుద్ధోన్మాద, ఫాసిస్ట్ విధానాలపై ఉద్యమిద్దాం



**పిడిఎస్యు-పి వై ఎల్ సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి**

నల్లగొండ బ్యూరో, మార్చి 23 (వార్తా వేదిక సూర్య )

రవి అస్తమించని బ్రిటిష్ వలస పాలన పై తిరుగుబాటు జెండాఎత్తి విప్లవాగ్ని రగిలించిన యువ కిషోరాలు షహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా, నల్లగొండ జిల్లా కేంద్రంలో పిడిఎస్యు-పి వై ఎల్ సంఘాల ఆధ్వర్యంలో షహిద్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. వి చారి మాట్లాడుతూ.. భారత దేశంలో సామ్యవాదం, సార్వభౌమాధికారం, లౌకికవాదం, సోషలిజం, సమసమాజాన్ని స్వప్నించిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అమరులై నేటికీ 95 ఏండ్లు గడుస్తుందని అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించి యుక్త వయస్సులోనే ఉరికంబాన్ని ముద్దాడిన యోధులని అన్నారు. బ్రిటిష్ పార్లమెంట్ పై పొగ బాంబులు విసిరి వెన్నులో వణుకు పుట్టించారని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల సాహసం, తెగువ, త్యాగనిరతి,దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తి దాయకం అని అన్నారు. నాడు అనేకమంది యువకులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేస్తే నేటి యువత డ్రగ్స్, గంజాయి, మాదక ద్రావ్యాల మత్తులో మునుగుతూ ప్రశ్నించడం మరిచి పోయారని అన్నారు. పాలకుల పాదాసేవలో పడి కులం, మతం అంటూ విద్వేషాలు రెచ్చగొట్టే వారివెంటే ఉంటున్నారని అన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక యువత ఉ ద్యోగాలు లేవని, రైతు, కార్మిక చట్టాలు కార్పొరేట్ కు అనుకూలంగా మలచబడ్డాయని అన్నారు. మహిళలకు రక్షణ లేదని, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటాయని తెలిపారు. మరోవైపు అమెరికా, ఇజ్రాయేల్ సంయుక్త దాడిని ఇరాన్ పై కొనసాగిస్తుంటే కనీసం నివారించే వైపుగా కేంద్రం లేదని అన్నారు. ఫలితంగా గ్యాస్, పెట్రోల్ ధరలు పెరిగాయని అన్నారు.

అమెరికా సామ్రాజ్యవాద దాడులు, దేశంలో మోడీ ప్రభుత్వ ఫాసిస్ట్ విధానాలను నిరసిస్తూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా అధ్యక్షులు బొంగరాల నర్సింహా, పి డి ఎస్యు నాయకులు జె. మహేష్, ఆర్. ప్రవీణ్, కే. రవి శంకర్, ఎం. సుధాకర్, బి. రమేష్, ఐ. లోకేష్, సంతోష్, మాధవ్, రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.



# పూలే--అంబేడ్కర్ జయంతుల సందర్భంగా కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉ త్సవాలు జయప్రదం చేయండి

**పాలడుగు నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి**

నల్లగొండ బ్యూరో, మార్చి 23 (వార్తా వేదిక సూర్య )

మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతుల సందర్భంగా కులరహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. ఈనెల 28 న నల్లగొండలో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని కందుకూరి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహనీయుల ఆశయాలను కొనసాగించడానికి భావితరాలకు సామాజిక వివక్ష, అన్యాయాలు, దళితుల సంక్షేమం మరియు అభివృద్ధి అంశాలపై సమగ్ర చర్చలు జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.నేటికీ కుల వివక్ష తీవ్రమైన రూపం దాలుస్తోందని, కులం--మతం పేరుతో సమాజంలో విభజనలు సృష్టించే కుట్రలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు, కులదురహంకార హత్యలు, కులాంతర వివాహాలపై దాడులు పెరుగుతున్నాయని అన్నారు. సమాన అవకాశాలు దళితులకు అందకుండా అడ్డంకులు సృష్టించే పరిస్థితులు బహిరంగంగా కనిపిస్తున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో పూలే--అంబేడ్కర్ జనజాతర ద్వారా కులరహిత సమానత్వం కోసం సామాజిక సాంస్కృతిక ఉ త్సవాలు నిర్వహిస్తున్నామని, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు సామాజిక సంఘాలు ప్రజా సంఘాలు ప్రజలు, ప్రజాతంత్ర వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ పత్రికా సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు రెమిడాల పరిసరాములు, జిల్లా సహాయ కార్యదర్శి దైద శ్రీను, ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు దోరేపల్లి మల్లయ్య, యేసు,నల్ల రామస్వామి బొంగరల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులు సరైనది కాదు

**అరెస్టు అయినంత మాత్రాన ఉద్యమాలు ఆపలేరు**

**బిజెపి కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు భూతరాజు భరత్ కుమార్**

దేవరకొండ మార్చ్ 23 (వార్త వేదిక సూర్య):-




కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని చట్ట భద్రత కల్పించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టు ఇచ్చిన ఆరు గ్యారంటీలను విస్మరించినందున అసెంబ్లీ ముట్టడి చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపునివ్వడం జరిగింది అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ బిజెపి కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడి చేస్తారని భావించిన ప్రభుత్వం ముందస్తుగా అక్రమ అరెస్టులుచేయడం జరిగింది అరెస్టు అయినంత మాత్రాన ప్రజా ఉ ద్యమాల ఆపలేరని ఆయన అన్నారు అరెస్టు చేసిన వారిలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జంగిటి మల్లేష్ యువమోర్చా మండల నాయకులు లింగంపల్లి గణేష్, మైనార్టీ మోర్చా మండల నాయకులు సయ్యద్ అలీ సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్య బూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజి ఉదయ్ రాహుల్ ఏబీవీపీ పట్టణ కార్యదర్శి దినేష్ చరణ్ తదితరులు పాల్గొన్నారు

# కొండ మల్లేపల్లి ప్రిమియం లీగ్ సీజన్ 2లో గెలుపొందిన జట్టు కు ప్రథమ బహుమతి అందించిన బి ఆర్ యస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ మార్చి 23 (వార్త వేదిక సూర్య):-



దేవరకొండ నియోజకవర్గం లో కొండమల్లేపల్లి మండలశీలో జరిగినటువంటి ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి మరియు సిల్ట్ ను బి అర్ యస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ అందజేశారు ఈ కార్యక్రమంలో సత్యం. రామకృష్ణ జాగ్రూ బావోజీ.రజిని.కోటేష్ మరియు ఆర్గనైజర్ మరియు జట్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లేశ్వరి, అశోక్ చంద్ర

నల్లగొండ బ్యూరో, మార్చి 23 (వార్తా వేదిక సూర్య )



కేశరాజుపల్లి నుండి పాతపల్లి, శేషమ్మగూడెం, తానేదానేపల్లి వరకు తారురోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరుతూ,నల్గొండ జిల్లా కలెక్టర్ కి 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లేశ్వరి -అశోక్ చంద్ర వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నల్లగొండ నగరపాలక సంస్థ కేశ రాజుపల్లి అద్దంకి బైపాస్ నుండి పాతపల్లి, శేషమ్మ గూడెం, తనేదార్ పల్లి వరకు ఉన్న తార్ రోడ్ గత రెండు సంవత్సరాల నుండి అనేక గుంతలు ఏర్పడ్డాయని అన్నారు.కంకర తేలి వాహనాలు ప్రయాణించేటప్పుడు విపరితమైన దుమ్ము లేవడం వల్ల వందల మంది ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ఈ రోడ్డు వెంట వెళ్లడం కష్టంగా ఉ ందని తక్షణం తారు రోడ్డు నిర్మాణం చేయలని. పాత పల్లె శేషమ్మ గూడెం మధ్యలో ఉన్న కల్వర్టు వద్ద వర్షాకాలం భారీగా వరద నీరు రావడం వలన ప్రయాణికులు ప్రయాణించే వీలు లేకుండా ఉ ంటుందని ఈ సమస్య అనేక సంవత్సరాలు నుంచి ఉందని ఈ రోడ్డు నుండి కాజీరామారం, తానేదారుపల్లి,అల్లిగూడెంగూడెం, శేషమ్మ గూడెం ప్రజల నిత్యం ప్రయాణించేందుకు కష్టంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం పై గరికపాటి నరసింహ రావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ మీసాల సైదులు**

నల్లగొండ బ్యూరో, మార్చి 23 (వార్తా వేదిక సూర్య )

ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం పై గరికపాటి నరసింహ రావు చేసిన వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని. రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ మీసాల సైదులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "మధ్యాహ్న భోజనం ఎందుకు పెట్టాలి,గుడ్డు ఎందుకు ఇవ్వాలి, పుస్తకాలు, డ్రెస్‌లు ఇస్తే చదువుకుంటారా?" అనే విధంగా చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారాహిత్యంగా, పేదలు,బహుజన విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో అసమానతలను పెంచే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. నేటి సమాజంలో ఎస్సీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో చదివి ఐఏ ఎస్, ఐ పి ఎస్, ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారు. ఇది ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్లే సాధ్యమైందని తెలిపారు. బి.ఆర్. అంబేద్కర్ విద్యను దేవాలయం తో సమానంగా భావించారు. అలాంటి విద్యా వ్యవస్థను కించపరిచే విధంగా మాట్లాడటం అనేది సమాజానికి అన్యాయం చేయడమే. వెంటనే గరికపాటి నరసింహ రావు తన వ్యాఖ్యల పై క్షమాపణ చెప్పాలని, లేదంటే సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# క్రీడలలో గెలుపొందిన విజేతలను అభినందించిన భాజపా నాయకులు

మోత్కూరు, మార్చి 23 (వార్త వేదిక సూర్య ):



ఇటీవల భారత ప్రధానమంత్రి పేరిట సంసద్ ఖేల్ మహోత్సవంలో భాగంగా కబడ్డీ, వాలీబాల్ ,క్రికెట్ ,కోకో క్రీడలలో ప్రథమ ద్వితీయ బహుమతులు చేసుకున్న క్రీడాకారులకు ఆదివారం భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర గవర్నర్ శివప్రసాద్ శుక్ల చేతుల మీదుగా బహుమతులు భాజాపా మండల అధ్యక్షులు గుదె మధుసూదన్ యాదవ్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ క్రీడలలో భాగంగా మండలంలోని దత్త పోగుట క్రీడాకారులు వాలీబాల్ ప్రథమ బహుమతి, కబడ్డీ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారన్నారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్ రాధారపు మల్లేశం , ప్రధాన కార్యదర్శి పైళ్ల సతీష్ అభినందించారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు. .

మోత్కూరు, మార్చి 23 (వార్తా వేదిక సూర్య ):



రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అక్రమాలతో పాటు అరాచక కమిషన్ల పాలన సాగిస్తున్న ప్రభుత్వం వైఫల్యాన్ని నిరసిస్తూ బాజపా రాష్ట్ర కమిటీ మేరకు సోమవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా మోత్కూరు పోలీసులు భాజపా నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ సమాజం కోసం ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగిస్తామన్నారు. అరెస్టులతో ఉద్యమాలను భాజపా ఆపలేరని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో భాజపా పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులా రెడ్డి, జిల్లా నాయకులు కొనతం నాగార్జున్ రెడ్డి , గౌరు శ్రీనివాస్ గుప్తా, ఎడ్ల రాము, దీటి సందీప్ తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలి.

మోత్కూరు, మార్చి 23 (వార్త వేదిక సూర్య );



పదవ తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఫ్లయింగ్స్ స్కాడ్ మహదేవ రెడ్డి ఎంపీడీవో బాలాజీ నాయక్ ఎంఈఓ ను సూచించారు. పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్షల సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సేక్రెడ్ హార్ట్ ఉన్నత పాఠశాలలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల మౌలిక సదుపాయాలను ఎంఈఓ ను అడిగి తెలుసున్నారు. పరీక్ష నిర్వహణ తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంఈఓ టి సత్యానారాయణ ,ఎంపీఓ జనార్దన్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత అధికారులదే

**జి కలెక్టర్ చంద్రశేఖర్ రావు**

నల్గొండ టౌన్ మార్చ్ 23 /వార్త వేదిక సూర్య/





ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు క్షేత్ర స్థాయిలో స్పష్టంగా కనిపించేలా చూడా ల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు.ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయం లో ప్రజల వద్ద నుండి ఫిర్యాదుల ను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీ కరణ తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీ క్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పా లన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను సీరియస్ గా తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితులలో ని ర్ల క్ష్యం చేయవద్దని, గతంలో ఆదే శించినట్లు ఏప్రిల్ 2న నిర్వ హించే గ్రామసభలో ప్రభుత్వ ప్రాధామ్య పథకాలు, 6 గ్యారం టీలకు సంబం ధించి గ్రామపంచాయతీ, మండల, మున్సిప ల్,జిల్లా వారిగా లబ్ధి పొం దిన లబ్ధిదారుల జాబితాను తక్ష ణమే తయారు చేసి సిపిఓకు సమర్పించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు మున్సిపాలిటీలు, గ్రామపంచా యతీల ను సందర్శించి ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్య క్రమాన్ని చురుకుగా నిర్వహించాలి. క్షేత్రస్థాయిలో పర్య టిం చి సమస్యలు పరిష్కరించేందు కు కృషి చేయాలని ఆదేశిం చారు.జనగణనకు సంబంధించి తక్షణమే ఎన్యుమరేషన్ బ్లాక్ లను నిర్ణయించడంతో పాటు సూపర్వైజర్ల తుది జాబి తాను రూపొందించాలి అంతేకాక నియామకపు ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న దృ ష్ట్యా వివిధ పథకాల కిం ద నిధులు పొందిన అధికారులందరూ తక్షణమే యుటీ లై జేషన్ సర్టిఫికెట్లను స మర్పించాలన్నారు. జంతుసంరక్ష ణ లో భాగంగా మిర్యాలగూడలో చేపట్టిన ఏబీసీ స్టెరిలైజేషన్ కేంద్రం పనులను వేగవంతం చేయాలని చెప్పారు. మిర్యాల గూడ మున్సిప ల్ కమిషనర్ ప్రతిరోజు పనులు జరిగేలా చూడాలన్నారు. దేవరకొండ ఆర్డీఓ దేవరకొండలో ఏ బిసి కేంద్రం ఏర్పాటుకు రెండు ఎ కరాల స్థలాన్ని చూడాలని, అంద రూ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి అన్ని మేజర్ గ్రామ పంచాయతీలు, అన్ని ము న్సిపాలిటీలలో ఏబీసీల ఏర్పా టుకు స్థలాన్ని చూడాలన్నారు. కుక్కల రిహబిలిటేషన్ గా ను నల్గొండ మున్సిపల్ కమిషనర్ నల్గొండలో కుక్కల షెల్టర్ ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేకించి ప్రభుత్వ సంస్థల ఆవర ణలలో సంచరించేకు క్క లకు సెంటర్లకు తరలించే ఏర్పాటు చేయాలి. 99 రోజుల కా ర్యచరణ ప్రణాళిక లో భాగంగా ఒక రోజు "దత్తత" కా ర్యక్ర మాన్ని నిర్వహించి ఆవులు, కుక్కలను దత్తత ఇచ్చేలా జి ల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ చూడాలని ఆదేశిం చారు. దీనికి మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ సహకార అం దించాలని కలెక్టర్ ఆదేశిం చారు. ఈ సమావేశంలో ఉ పాధి హామీ తదిత అంశాలపై సమీక్షించారు. కాగా ఈ సోమవారం రెవెన్యూ శా ఖకు 40 పిటిషన్లు,ఇతర శాఖలకు 43 పిటిషన్లు, మొత్తం 83 ఫిర్యా దులను ప్రజలు ప్రజావాణిలో సమ ర్పించారు. మిర్యాలగూడ సబ్ క లెక్టర్ నారాయణఅమిత్, రెవెన్యూ అదనపు కలెక్ట్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవ రకొండ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# నిధుల మళ్లింపుపై సర్పంచుల ధర్నా

**మెటీరియల్ కంపోనెంట్ నిధులు ఇవ్వాలని డిమాండ్**

ఆత్మకూరు (ఎం), మార్చి 23(వార్త వేదిక సూర్య):



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద గ్రామలలో లేబర్ కంపోనెంట్ ద్వారా దాదాపు రూ.50 లక్షల పనులు కూలీల చేత పూర్తి చేయించినప్పటికీ, సంబంధిత మెటీరియల్ కంపోనెంట్ నిధులు మంజూరు కాకపోవడం సర్పంచులు ఆగ్రహానికి దారితీసింది.బిఆర్ఎస్ బిజెపి సర్పంచులు,నాయకులు ఎంపీడీవో కార్యాలయం ముందు బైటంచి ధర్నా నిర్వహించారు.

సర్పంచులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ పనులకు అనుగుణంగా 40 శాతం మెటీరియల్ కంపోనెంట్ కింద సుమారు ఒకొక్క గ్రామానికి రూ.20 నుండి 30 లక్షల నిధులు విడుదల కావాల్సి ఉంది. అయితే, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ తమ ప్రభావంతో జిల్లా అధికారులపై ఒత్తిడి తెచ్చి బిఆర్ఎస్,బిజెపి సర్పంచులు ఉన్న గ్రామానికి రావాల్సిన నిధులను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉన్న గ్రామాలకు మళ్లించడం జరిగింది.దీంతో గ్రామ అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని, ముఖ్యంగా సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వంటి కీలక పనులు ఆగిపోయాయని సర్పంచ్ లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, మా గ్రామానికి కేటాయించాల్సిన 40 శాతం మెటీరియల్ కంపోనెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్, సుంకరి మంజుల పరుశురాం ,గడ్డం ముత్తమ్మ,ఎరుకల యతిశ్వర్ గౌడ్, కొంగరి యాదగిరి, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ బీజేపీ రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి,యాస ఇంద్రారెడ్డి,భాషబోయిన ఉప్పలయ్య,కంభోజు భానుప్రకాష్,కోరె బిక్షపతి పంజాల వెంకటేష్ ,దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, సోమరాజు, కొల సత్తయ్య గౌడ్,బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశినాథ్ బండారి సత్యనారాయణ, సోలిపురం అరుణ, నాతి రాజు గౌడ్,ఎరుకల స్వామి,ఎలందర్,గడ్డం సతీష్,గడ్డం అశోక్, యాటమధు బొక్క వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**కెఎల్ఆర్ ట్రస్టు ద్వారా మాతృదేవోభావ అనాధాస్రానికి అప్పన్న హస్తం**

**జీవితాంతం పేదలకు సహాయం అందిస్తా: కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**

మహేశ్వరం మార్చ్ 23 వార్త వేదిక సూర్య

ఐరన్, మెటీరియల్ అందటంపై నిర్వాహకులు గిరి కృతజ్ఞతలు. పేదలకు, అభాగ్యులకు, పేద విద్యార్థులకు నిరంతరం కేఎల్ఆర్,ట్రస్ట్ ద్వారా సేవ చేసే భాగ్యం కలగటం తన అదృష్టమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, కేఎల్ఆర్ , ట్రస్ట్ అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.జిహెచ్ఎంసి డివిజన్ నాదర్ గుల్ గ్రామంలోని మాతృదేవో భవ అనాథాశ్రమానికి రూ.10 లక్షల విలువ చేసే భవన నిర్మాణ ఇనుము సహా మెటీరియల్ అందజేశారు ట్రస్ట్ నిర్వాహకులు. అభాగ్యులు, నిరుపేదలు, మతిస్థిమితం లేని వారికి ఆశ్రమం కల్పిస్తున్న గట్టు గిరి,ని కేఎల్ఆర్,అభినందించారు.

నూతన ఆశ్రమంలో జరుగుతున్న పనులను లక్ష్మారెడ్డి, గతంలో పరిశీలించారు. తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.10లక్షల విలువైన మెటీరియల్ ను పంపటంతో అనాథాశ్రమ నిర్వాహకులు గట్టు గిరి సంతోషం వ్యక్తం చేశారు.

సేవకుడే నాయకుడు: కాంగ్రెస్ నేతలు,సేవకుడే నాయకుడు అంటూ పదేపదే మాట చెప్పే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని నాదర్ గుల్ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. పేదల కోసం కెఎల్ఆర్ , ట్రస్ట్ స్థాపించి ఎందరికో సేవ చేస్తున్నారని కొనియాడారు. ఓట్ల కోసం కాకుండా పేద విద్యార్థుల కోసం సైతం లీడిండియా స్థాపించి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను, నైపుణ్య శిక్షణను నేటి తరానికి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,అందిస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం హస్తం పార్టీ నేతలు గుర్తు చేశారు.

# మహోన్నత చరిత్ర వెలుగులోకి రావాలి



**- "మేము సైతం" ఆవిష్కరణలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

కూకట్ పల్లి ( హైదరాబాద్ );

ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఘనమైన చారిత్రక వైభవం భావి తరాలకు తెలియజేసేందుకు "మేము సైతం" స్వచ్ఛంద సంస్థ ద్వారా జర్నలిస్టులు ముందుకు రావడం ఆదర్శనీయం అభినందనీయమని తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా సెల్ అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కూకట్ పల్లి లోని సోమవారం ప్రెకాస స్టూడియోలో మేము సైతం బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని మేము సైతం బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజిగిరి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల సమగ్ర రూపాన్ని, చరిత్రను కళ్ళకు కట్టేలా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.చరిత్ర కనుమరుగు కాకుండా భావితరాలకు అందించే బాధ్యత జర్నలిస్టులు తీసుకోవడం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. సభ ప్రారంభకులుగా విచ్చేసిన తెలంగాణ సమాచార హక్కు కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ మేము సైతం సంస్థ తలపెట్టిన బృహత్తర కార్యక్రమం అద్భుతమని, తాను సైతం భాగస్వామినై బాధ్యతగా తనవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం . సీనియర్ జర్నలిస్ట్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ ఇప్పటికే భాగ్యనగర చరిత్ర ఎన్నో గ్రంథాల రూపంలోకి వచ్చినా ఏదీ సమగ్రంగా లేదని, జర్నలిస్టులు ఒక బాధ్యతగా ఈ ఐదు జిల్లాల్లోని మట్టిలో మాణిక్యాలను గుర్తించి వెలుగులోకి తెచ్చి భవిష్యత్ తరాలకు గొప్ప స్ఫూర్తి గ్రంథంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి టీజీఎస్పి డి డి ఎం ఎస్ ఏ అధ్యక్షులు ఒప్పు సత్యనారాయణ అధ్యక్షతన వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎం. ప్రతాప్, పిసాటి జంగారెడ్డి, పైళ్ళ విఠల్ రెడ్డి, ఎర్ర యాకయ్య, తేళ్ల హరికృష్ణ, వినయ్ కుమార్ పాల్గొన్నారు.



# గ్రంథాలయ చైర్మెన్ ను సన్మానించిన విశ్వభారతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

మోత్కూరు, మార్చి 23 (వార్త వేదిక సూర్య ):

మోత్కూరు శాఖా గ్రంథాలయ చైర్మెన్ గా రెండవ సారి నియమితులైన విశ్వభారతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కోమటి మత్స్యగిరిని సోమవారం శాఖా గ్రంథాలయంలో విశ్వభారతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురుకు విద్యార్థులు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి విశ్వభారతి పాఠశాల ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆ పాఠశాల పూర్వ గురువులు పురుగుల రాములు, బయ్యని రాజు, సజ్జనం మనోహర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ప్రతినిధులు పురుగుల శ్రీను, బోల్లేపల్లి శ్రావణ్, అవిశెట్టి రాజు, ఎడ్ల శ్రీకాంత్,నిలిగొండ సైదులు, జినుకల రమేష్,చొల్లేటి నరేష్,మన్నె కరుణాకర్,పురుగుల భాస్కర్, నిలిగొండ మహేష్,జినుకల యాకన్న ,దుబ్బాక అశోక్, ఎం. డీ అక్బర్,ఎడ్ల పాండు,జటంగి నాగరాజు, నిలిగొండ మహేష్,దొంతోజు నవీన్, నారబోయిన ఉపేందర్, మందుల మల్లేష్, హరిబాబు, శ్రీహరి లైబ్రరీ ఇంచార్జీ చిలకమర్రి బాబూ చారి తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్‌హెచ్ యూనివర్సిటీ క్యాంపస్లో సాంకేతికత వ్యవసాయ భవిష్యత్తులను ఐ ఈ ఈ ఈ

**సాంకేతిక వ్యవసాయంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి**

మొయినాబాద్ మున్సిపాలిటీ మార్చ్ 23 (వార్తా వేదిక సూర్య)

మొయినాబాద్ మున్సిపాలిటీ అజీజ్ నగర్ యూనివర్సిటీ క్యాంపస్లో ఐఈఈఈహబ్‌నిర్వహించారు. సాంకేతికత వ్యవసాయ భవిష్యత్తులను ఐ ఈ ఈ ఈ

ఏర్పాటు చేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ పాల్ రోసెన్ (నాసా-జెపిఎల్, యుఎస్ఎ), డాక్టర్ కుమార్ విజయ్ మిశ్రా (యుఎస్ ఆర్మీ రీసెర్చ్ లాబొరేటరీ,యుఎస్ఎ),ప్రొఫెసర్ అలెజాంద్రో సి. ఫ్రెరీ (విక్టోరియా యూనివర్సిటీ ఆఫ్ వెల్లింగ్టన్, న్యూజిలాండ్) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఉపాధ్యక్షులు ఇంజనీర్ కోనేరు లక్ష్మణ్ హవిష్ మాట్లాడుతూ, సాంకేతికత వ్యవసాయ భవిష్యత్తును పునర్నిర్వచిస్తోంది. ఐఈఈఈ జీఆర్ఎస్ఎస్ సమ్మర్ స్కూల్ వంటి కార్యక్రమాలు, యువత తమ ఆవిష్కరణలను వాస్తవ ప్రపంచంలో ప్రభావం చూపేలా శక్తివంతం చేస్తున్నాయి కేఎల్‌హెచ్‌లో, మేము అధునాతన సాంకేతికతలను అర్థం చేసుకోవడమే కాకుండా, భారతదేశ వ్యవసాయ వ్యవస్థలోని కీలక సవాళ్లను పరిష్కరించడానికి వాటిని వర్తింపజేసే ప్రతిభను పెంపొందించడానికి కట్టుబడి ఉన్నాము" అని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. రామకృష్ణ,కన్వీనర్ డాక్టర్ మౌస్మి అజయ్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంతో పాల్గొన్నవారు సుసంపన్నమైన జ్ఞానాన్ని, ప్రపంచ స్థాయి అనుభవాన్ని, మరియు వ్యవసాయ భవిష్యత్తును మార్చడానికి సాంకేతికతను ఉపయోగించుకోవాలనే నూతన ప్రేరణను పొందడంతో, ఇది స్ఫూర్తిదాయకంగా ముగిసింది. కేఎల్‌హెచ్ అజీజ్ నగర్ క్యాంపస్, సుస్థిర అభివృద్ధికి దోహదపడే వర్ధమాన సాంకేతికతలలో ఆవిష్కరణలకు కేంద్రంగా తన పాత్రను మరింత బలోపేతం చేస్తూ, అంతర్విషయ పరిశోధన, ప్రపంచ సహకారం మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అభ్యాస పర్యావరణ వ్యవస్థలపై దృష్టి సారిస్తూనే ఉంది.ఈ కార్యక్రమానికి ముఖ్య ఆకర్షణలలో ఒకటిగా, డాక్టర్ పాల్ రోసెన్ (నాసా-జెపిఎల్, యుఎస్ఎ), డాక్టర్ కుమార్ విజయ్ మిశ్రా (యుఎస్ ఆర్మీ రీసెర్చ్ లాబొరేటరీ, యుఎస్ఎ), మరియు ప్రొఫెసర్ అలెజాంద్రో సి. ఫ్రెరీ (విక్టోరియా యూనివర్సిటీ ఆఫ్ వెల్లింగ్టన్, న్యూజిలాండ్) వంటి విశిష్ట అంతర్జాతీయ నిపుణులతో పాటు, ఎన్ఆర్ఎస్సి-ఇస్రో డైరెక్టర్ (ఔట్రీచ్) డాక్టర్ ఆర్. శ్రీనివాస్, విజేందర్ బి. రెడ్డి (ఇస్రో), మరియు నారాయణరావు బి. (ఎన్ఐటి వరంగల్) వంటి ప్రముఖ జాతీయ వక్తలు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

▶▶ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



యాదగిరిగుట్ట మార్చి 23 (వార్త వేదిక సూర్య ) :యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసున్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ బి డిజిటల్ ఫ్లెక్సీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టి జె ఏ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి/ మార్చి 23 (వార్త వేదిక సూర్య ): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో నూతన ంగా ఏర్పాటు చేసిన బి.ఎస్.బి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అనంతరం బి ఎస్ బి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ అధినేతలు భాస్కర్,శంకర్, భాలరాజు కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో పాటు ఎస్ ఆర్ ఫ్లెక్సీ అధినేతలు శ్రీకాంత్, మధు, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నాగులమ్మ

– వైభవోపేతంగా నాగులమ్మ జాతర మహోత్సవం

– దర్శించుకొని పూజలు చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు





కోరుట్ల, మార్చి 23 (వార్త వేదిక సూర్య ): కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నిలిచే కోరుట్ల మండలంలోని నాగులపేట నాగులమ్మ జాతర మహోత్సవం సోమవారం వైభవోపేతంగా నిర్వహించారు. నాగులమ్మ జాతర మహోత్సవశీలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై భక్తిప్రప త్తులతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నాగులమ్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన జువ్వాడి కృష్ణారావు కు అర్చకులు బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, బ్రహ్మన్నగారి కిషన్ శర్మ వేదోక్తంగాపూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నాగులమ్మ అమ్మ దయ ఉంటే ప్రజలశీతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండేలా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్, మంతెన గంగనర్సయ్య, నవీన్ రెడ్డి, స్వామి, వెంకటి, వెంకటేష్ గౌడ్, శంకర్ గౌడ్, ఆయిండ్ల గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంట నివారణ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



మోత్కూరు,( అడ్డగూడూరు ) మార్చి 23( వార్తా వేదిక సూర్య): పశువుల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం పశువులకు ఉచిత గాలి కుంట నివారణ కోసం ప్రత్యేక శిబిరా లను ఏర్పాటు చేస్తుందని ఈ అవకా శాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలని పశు వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి కోరారు. సోమవారం అడ్డగూడూరు మండలం కంచన పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గాలికుంట నివారణ చర్యలలో భాగంగా సోమవారం 80 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చేడే అంబేద్కర్, వైద్య సిబ్బంది , గోపాలమిత్ర బృందం రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ పల్టీ

▶▶ తప్పిన ప్రాణాపాయం



మోత్కూరు, మార్చి 23 (వార్త వేదిక సూర్య): మండలంలోని ముశిపట్ల గ్రామంలో రైతు ముత్యంరెడ్డి సంబంధించిన ధాన్యాన్ని సోమవారం ధతప్పగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ పై గుండు భాస్కర్ డ్రైవింగ్ చేస్తూ అనాజిపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్మటానికి వెళ్తుండగా వలిగొండబిబి తొర్రూర్ ప్రధాన రహదారి అయిన దత్తప్పగూడెంలోనే స్టీరింగ్ లాక్ కావడంతో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పెద్ద ప్రమాదం లేకపోయినప్పటికీ రైతుముత్యంరెడ్డికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం తెలిసింది.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చేయాలి



మోత్కూరు, మార్చి 23 (వార్తా వేదిక సూర్య): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల నెరవేర్చకుండా గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు మళ్ళీ శంకుస్థాపన చేస్తూ తెలంగాణ ప్రజల ను తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్య మంత్రి వ్యవహరిస్తున్నారని బారాస జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ రాంపాక నాగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేటలో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీకి ఏప్రిల్ 13 2022 న అప్పటి రాష్ట్ర మంత్రులు నిరంజన్ రెడ్డి హరీష్ రావు చేస్తే ఆదివారం ఆ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మళ్ళీ ఫ్యాక్టరీ ప్రారంభించి శంకుస్థాపన స్వీకారం చేశారని తెలిపారు. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హాయంలోనే అన్ని వర్గాల పేదలకు సంక్షేమ పథకాలను అందాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమంపై ప్రభుత్వాన్ని బి.ఆర్.ఎస్. ప్రశ్నిస్తే నోటి దురుసుతో తమ నేతలను తిట్టడం ముఖ్యమంత్రి మానుకోవాలన్నారు. ఇప్పటికైనాఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలతోపాటు 420 హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## సామ్రాజ్యవాదం -మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కు మనమిచ్చే ఘన నివాళి

▶▶ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో
ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



రామన్నపేట,మార్చి 23 (వార్త వేదిక సూర్య) : సామ్రాజ్యవాదం–మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడడమే భగత్ సింగ్ కు మనమిచ్చే ఘన మైన నివాళి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపుని చ్చారు. స్థానిక సుభాష్ సెంటర్లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి స్థానిక నాయకులతో కలిసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమెరికన్ సామ్రా జ్యవాదం తీవ్రస్థాయిలో పేట్రేగిపోతుందని ట్రంపు విచక్షణా రహితంగా ఓ నియంతల వ్యవ హరిస్తు న్నాడని బలహీనమైన దేశాలని ఆసరాగా చేసుకొని యుద్ధం ప్రకటిస్తూ ప్రపంచాన్ని అశాంతి వైపు తీసుకెళ్తున్నాడని అన్నారు. గత కాలం నుండి సామ్రాజ్యవాదం వివిధ రూపాల్లో పెట్రేగిపోతుందని. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ లాంటి త్యాగదనలు ప్రాణాలర్పించి దేశాన్ని సాధించి పెట్టారని. భగత్ సింగ్ లాంటి వీరుల త్యాగాలు వృధా చేసే విధంగా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని. దేశ సార్వభౌమత్వాన్ని అమెరికన్ సామ్రాజ్యవాదానికి తాకట్టుపెట్టి చోద్యం చూస్తోంది అన్నారు. రహస్యవాణిజ ఒప్పందాలను కుదుర్చుకొని దేశ ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసి ధరల పెంపు చేసి సామాన్యులపై భారాన్ని మోపుతోందని అన్నారు. మరోవైపు మత ఉన్మాదంతో దేశ లౌకిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ మనుషుల మధ్య వైశమ్యాలను పెంచి పోషిస్తుందని అన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వ ఆలంబించే మత ఛాందసవాద విధానాలకు వ్యతిరేకంగా దేశంలో ఉన్న యువత పోరాడడమే భగత్ సింగ్ కు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు పుట్టల ఉదయ్ కుమార్,శానగొండ రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటీ సభ్యుడు బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కూరెళ్ళ నరసింహ చారి, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మెట్టు శ్రవణ్ కుమార్,బావండ్లపల్లి బాలరాజు, తోలుపునూరి శ్రీనివాస్, బొడిగ రజిత,పల్లె సత్యం, మునికుంట్ల లెనిన్ అంబటి మల్లారెడ్డి, శానగొండ వెంకటేశ్వర్లు,కొమ్ము అంజయ్య, బర్ల బాబురావు, అప్పల సురేందర్ ,తాటిపాముల నవీన్, పాలం అంజయ్య,ఆకిటి శీను, ఆకిటి మల్లేష్, ఎర్రోళ్ల నరసింహ, భావనపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నో హెల్మెట్ , నో డ్రైవ్



యాదగిరిగుట్ట మార్చి 23 ( వార్త వేదిక సూర్య ) : యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంశు యాదవ్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా యాదగిరిగుట్ట ట్రాఫిక్ పిఎస్ పరిధిలో వంగపల్లి, పెద్ద కందుకూరు, ఆలేరు, మోటకొండూరు పరిధిలో హెల్మెట్ లేకుండా నేషనల్ హైవే 163, హైవే ఎక్కే వాహనాలకు స్పెషల్ గా కౌన్సిలింగ్ చేయించి, అవసరమైన వాళ్లకి హెల్మెట్ కొనిపించి, హె ల్మెట్ ధరించని వాళ్లకు ఫైన్లు విధించడం జరిగింది. వరంగల్ హైవే మీద టూ వీలర్స్ వాహన దారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరిం చా లని లేనియెడల ఇకమీదట కచ్చితంగా ఫైన్లు విధించడం జరు గు తుందని స్థానిక యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ తెలి పారు. ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల తలకు గాయాల తీవ్రత తగ్గుతుందని హాస్పటల్లో అయ్యే బిల్లు కూడా తగ్గుతుందని తెలిపినారు. ఈరోజు యాదగిరిగుట్ట ట్రాఫిక్ పిఎస్ పరిధిలో 36 హెల్మెట్లు కొనిపించడం,అదేవిధంగా హెల్మెట్ ధరి ంచని వాహనదారులకు 44 ఫైన్స్ విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్, ఆర్ఎస్ఐ రాజు, కానిస్టేబుళ్లు కోటి,సురేష్,నితిన్, సైదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి



యాదగిరిగుట్ట మార్చి 23 (వార్త వేదిక సూర్య ) : అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో అమర వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య జిల్లా కార్యదర్శి పెరబోయిన మహేందర్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ పాత్ర అమూల్యమైందని, ఆయన పేరు చరిత్రలో అజరామరంగా నిలిచిపోయిందని తెలిపారు. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి మాత్రమే కాకుండా, రైతులు, కార్మికులు, పేదలపై జరిగే దోపిడీ నుంచి విముక్తి పొందడం కూడా అని ఆయన పేర్కొన్నారు. 1919లో జరిగిన జలియన్‌వాలాబాగ్ ఘటన యువ భగత్ సింగ్ మనసులో తిరుగుబాటు భావాలను నాటిందని, ఆ సంఘటన ఆయనను విప్లవ మార్గంలో నడిపించిందని చెప్పారు. కేవలం 23 ఏళ్ల వయసులోనే ఉరికొయ్యలను ముద్దాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహావీరులుగా వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. 1931 మార్చి 23న బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లను ఉరిశిక్ష విధించినప్పటికీ, వారి త్యాగం భారత యువతలో చైతన్యం రగిలించి స్వాతంత్ర్య ఉద్యమంలో మరింతగా భాగస్వాములయ్యేలా ప్రేరేపించిందని చెప్పారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువత డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, క్రీడల వైపు దృష్టి సారించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని సూచించారు. అనంతరం అఖిలభారత యువజన సమైక్య ఆధ్వర్యంలో జూనియర్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యువజన సమైక్య నాయకులు కంబాల వెంకటేష్, కంబాల నరసింహ, అనంతుల నరసింహ, తోటకూర రాజశేఖర్, సంగి అరవింద్, మహేష్, మనోజ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన ప్రజా వ్యతిరేక పాలన

▶▶ రచ్చ శ్రీనివాస్



యాదగిరిగుట్ట మార్చి 23 (వార్త వేదిక సూర్య ) : రాష్ట్రంలో ప్రభుత్వంఅవినీతి, అరాచక కమీషన్ల పాలనతో తెలంగాణ ను భ్రష్టు పట్టిస్తూ ప్రజల బతుకులను ఆగం చేస్తూ భావితరాలకు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్ రామచంద్ర రావు గారి నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం తలపెట్టిన సందర్భంగా ఈరోజు పోలీసులు బిజెపి నాయకులను అక్రమంగా ఇంటిదగ్గర అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించడం జరిగింది. ఇలాంటి అక్రమ అరెస్టులకి భయపడేది లేదని ప్రజలలో బిజెపికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి అరెస్టులు కాంగ్రెస్ ప్రభుత్వం చేయించడం కాంగ్రెస్ దుర్మార్గ పాలన. రాబోయే ఎలక్షన్ లో ప్రజలు కాంగ్రెస్ పాలనఅంతం చేయడం తధ్యం అని రచ్చ శ్రీనివాస్ అన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలని ఆపలేరని ప్రజల కోసం పనిచేయడంలో బిజెపి ఎప్పుడు ముందుంటది. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ కు ప్రజలే తగిన బుద్ధి చెపుతారు. సోయి తప్పి పేదల ఉసురు పోసుకుంటున్న రేవంత్ సర్కారుకు సురుకులు పెడదాం అని రచ్చ శ్రీనివాస్ అన్నారు. అరెస్టయిన వారిలో పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యుడు గుంటుపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## నామకరణ వేడుకల్లో పాల్గొని బాబుని ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి/మార్చి 23,వార్త వేధిక సూర్య : బీబీనగర్ మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామానికి చెందిన జిలకపల్లి రాజు దంపతుల కుమారుని నామకరణ వేడుకల్లో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి పాల్గొని చిరంజీవిని ఆశీర్వ దించారు . ఈ సందర్భంగా గాదె కవిత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చిరంజీవి ఆరోగ్యంగా పెరిగి మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని దీవించారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి , బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శలో ఎదుగుదలకు కృషి చేయాలి

▶▶ బర్రె పూజిత - జహంగీర్ కౌన్సిలర్



యాదాద్రి భువనగిరి/మార్చి 23వార్త వేధిక సూర్య :విద్యార్థులు చిన్నప్పటినుండే ఉపాధ్యాయుల మార్గదర్శలో ఎదుగుదలకు కృషి చేయాలని 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత– జహంగీర్ కోరారు. సోమవారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 23వ వార్డులో బోయవాడ ఇందిరానగర్ నందు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ పాఠశాల నుండి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఉపాధ్యాయులు చూపిన మార్గంలో చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని కౌన్సిలర్ కొనియాడారు. అతిథులుగా అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గాయపాక శోభ, మాజీ మండల విద్యాధికారి బండారు రవి వర్ధన్ లు మాట్లాడుతూ ఇలాంటి సప్పరిపాలన దినోత్సవం విద్యార్థుల జీవితాలలో చాలా మార్పులు తీసుకువస్తాయని విద్యార్థుల భవిష్యత్తులో ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని, అందుకు విద్యార్థులు ఉన్నత ఆశయాలతో పై స్థాయికి రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ఆనంద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉజ్వల, మహేశ్వరి, అరుంధతి యూత్ సభ్యులు గోపే బాబు, బర్రె క్రాంతి, బర్రె చిరంజీవి, తదితరులు ఉన్నారు.

## గుడ్లపై గరికపాటి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం

▶▶ బహుజన సంఘర్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గంధమల్ల యాదగిరి



యాదాద్రి భువనగిరి/మోటకొండూరు/మార్చి 23 (వార్త వేదిక సూర్య ):ఇటీవల పేద విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన అత్యంత కీలకమైన మధ్యాహ్న భోజన పథకంపై, ముఖ్యంగా గుడ్ల పంపిణీపై గరికపాటి నరసిం హరావు చేసిన వ్యాఖ్యలను బహుజన సంఘర్షణ సమితి (బి ఎస్ ఎస్ ) తీవ్రంగా ఖండిస్తోందనీ వ్యవస్థాపక అధ్యక్షులు గందమల్ల యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మట్లాడుతూ ముందుగా ఒక విషయం స్పష్టంగా చెప్పాలి గరికపాటి నరసింహరావు ప్రవచనాలు, ఆయన ముక్కుసూటితనం, మూఢనమ్మకాల పై చేసిన విమర్శలు, గ్రంథాల్లోని లోపాలను ఎత్తిచూపే ధైర్యం, స్త్రీలను తక్కువగా చూసే సంప్రదాయాలను ప్రశ్నించే తీరు వంటి అంశాలు మాకు కూడా అభినందనీయం. సమాజంలో చైతన్యం కలిగించే ఆయన పాత్రను మేము గుర్తిస్తున్నాం. అయితే, అదే వ్యక్తి పేద విద్యార్థుల విషయంలో ఇలాంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరం, ఆందోళనకరం. గుడ్డును "గాడిద గుడ్డు"గా సంబోధిస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎగతాళి చేయడం, పాఠశాల భోజనంలో ఎక్కడైనా లోపాలు కనిపిస్తే "బల్లలు పడక మరేం పడతాయి?" అంటూ వ్యంగ్యంగా మాట్లాడటం, అలాగే గుడ్డు తిన్న పిల్లలు "సోమరిపోతులు అవుతారు, చదువు తగ్గుతుంది" అని వ్యాఖ్యానించడం పూర్తిగా ఆధారరహితం, బాధ్యతారాహిత్యం అని అన్నారు. పేద బహుజన కుటుంబాల్లో పిల్లలు సరైన పోషకాహారం లేక ఇబ్బందులు పడుతున్న వాస్తవాన్ని గమనించాలి. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న ఒక గుడ్డు వారి శారీరక, మానసిక అభివృద్ధికి కీలకంగా మారుతోంది. అటువంటి అవసరాన్ని ఎగతాళి చేయడం అంటే పేదల ఆరోగ్య హక్కులను తక్కువ చేసి చూడటమే. ఇది కేవలం ఒక వ్యక్తి అభిప్రాయం మాత్రమే కాదు ఇది సమాజంలోని బలహీన వర్గాల అవసరాలపై అసంవేదనను, మనువాద దృక్కోణాన్ని ప్రతిబింబించే ప్రమాదకర ధోరణీ అని అన్నారు. శాస్త్రీయంగా నిరూపితమైన పోషకాహారంపై ధార్మిక లేదా వ్యక్తిగత అభిప్రాయాలను రుద్దే ప్రయత్నం సమాజాన్ని వెనక్కి నెడుతుంది. ప్రజా వక్తగా గరికపాటి కి ఉన్న బాధ్యత ఎంతో గొప్పది. కానీ ఆ బాధ్యతను విస్మరించి పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే విధంగా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు. ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో గందరగోళాన్ని సృష్టించి పేదల సంక్షేమ పథకాలపై అనవసర అనుమానాలు కలిగిస్తాయి. ఇక ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం కేవలం భోజనం మాత్రమే కాదు ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫాం బట్టలు మధ్యాహ్న భోజనం

గుడ్లు వంటి పోషకాహారం ఇవన్నీ అందించడం ద్వారా వారి భవిష్యత్తును బలపరచడానికి ప్రయత్నిస్తోంది. ఈ సమగ్ర సంక్షేమ చర్యలను విమర్శించడం పేద పిల్లల ఎదుగుదలను అడ్డుకునే విధంగా ఉంటుంది భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి చిన్నారికి జీవన హక్కు (ఆర్టికల్ 21), విద్య హక్కు (ఆర్టికల్ 21ఏ) కల్పించబడింది. అలాగే ఆర్టికల్ 47 ప్రకారం ప్రజల పోషకాహారం మెరుగుపరచడం ప్రభుత్వం యొక్క ప్రధాన బాధ్యతగా పేర్కొనబడింది. అందువల్ల పిల్లల ఆకలి తీర్చడం, వారికి పోషకాహారం అందించడం దేశ, రాష్ట్ర ప్రభుత్వాల రాజ్యాంగబద్ధమైన కర్తవ్యం. మధ్యాహ్న భోజన పథకం ఈ బాధ్యతను నెరవేర్చే కీలక కార్యక్రమం. పాఠశాల భోజనంలో ఎక్కడైనా నాణ్యత లోపాలు ఉంటే వాటిని సరిదిద్దడం ప్రభుత్వ బాధ్యత. కానీ ఆ లోపాలను కారణంగా చూపించి మొత్తం పథకాన్ని ఎగతాళి చేయడం సరైన దృక్కోణం కాదు. ఇది కేవలం ఒక వ్యాఖ్య కాదు ఇది పేద పిల్లల గౌరవం, వారి భవిష్యత్తు, వారి హక్కులపై ప్రభావం చూపే విషయం. ఒక ప్రజా వక్తగా గరికపాటి కి ఉన్న బాధ్యతను గుర్తించి, ఇలాంటి వ్యాఖ్యలను నివారించాల్సిన అవసరం ఉందనీ అన్నారు. గరికపాటి నరసింహరావు గ వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి పేద విద్యార్థులను అవమానించిన వ్యాఖ్యలకు ప్రజల ముందు క్షమాపణ చెప్పాలి,మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతను మెరుగుపరచి, గుడ్ల పంపిణీని కొనసాగించడంతో పాటు వారానికి ఒకరోజు పేద విద్యార్థులకు మటన్ లేదా చికెన్ అందించే విధంగా పథకాన్ని బలోపేతం చేయాలనీ బహుజన సంఘర్షణ సమితి తరుపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

పేద పిల్లల ఆకలి, ఆరోగ్యం, గౌరవంపై ఎగతాళి చేసే ఎవరి వ్యాఖ్యలనైనా బహుజన సంఘర్షణ సమితిప్రతిఘటిస్తుంది. అని హెచ్చరిస్తూ బహుజన వర్గాల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుందనీ,పేద పిల్లల ఆహారం ఎగతాళి చేసే విషయం కాదు అది వారి హక్కు, వారి భవిష్యత్తు. ఆ హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. అని గుర్తు చేస్తున్నాం అని అన్నారు.

8 సినిమా CINEMA
యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 297
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
మంగళవారం
మార్చి 24, 2026

## విద్యుత్ ఉద్యోగుల కృషి వల్లనే రాష్ట్రంలో నిరంతరం విద్యుత్ సరఫరా

▸▸ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**మోత్కూరు, మార్చి 23( వార్త వేదిక సూర్య ):** విద్యుత్ ఉద్యోగుల కృషి వల్లనే రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమైందని రాష్ట ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి అన్నారు. మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన ఓర్సు సురేష్ అసిస్టెంట్ లైన్ మెన్ గా పనిచేస్తూ విధి నిర్వహణ 6 నెలల క్రితం ఆకాల మృతిచెందారు. విధి నిర్వహణలో ఆకాల మృతి చెందిన సురేష్ కుటుంబానికి గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం క్రింద రూపాయలు కోటి బీమా సహాయం మంజూరు చేశారు. ఈ చెక్కును సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యుల ఖాతాలో జమ చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ ఇన్సూరెన్స్ మంజూరు చేయడానికి కృషి చేసిన 1104 యూనియన్ జిల్లా, ప్రాంతీయ కార్యవర్గానికి సురేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి, జిల్లా సూపరింటెంట్ ఇంజనీర్ కందాల సురేష్, ను భువనగిరి డివిజినల్ ఇంజనీర్ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మోత్కూరు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బాలు నాయక్, 1104 యూనియన్ ప్రాంతీయ అధ్యక్షులు పడిగం యాదగిరి, జిల్లా కార్యదర్శి సూత్రవే అమర్నాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు వెంకటేశం, అదనపు కార్యదర్శి తిరుమలయ్య, భువనగిరి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మీర్జా షకీల్, రమేష్ రెడ్డి, కార్యనిర్వాక అధ్యక్షులు పంపర సత్యనారాయణ,కార్యదర్శి బాబుగౌడ్, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు ఆల్లే రమేష్ సోమేశ్వర్ రెడ్డి, నంబూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో కన్నా... అన్నదానం నిర్వహించడం అభినందనీయం



**మోత్కూరు, మార్చి 23 (వార్త వేదిక సూర్య ):** అన్ని దానాల కన్నా అన్నదానం నిర్వహించడం అభినందనీయమని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి అన్నారు. ప్రతి సోమవారం శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ సోమవారం మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న, కళ్యాణి ల జన్మదినం సందర్భంగా ఆలయ భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా అన్నదాన నిర్వహించిన వెంకన్న దంపతులను సోమిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు బుర్ర కృష్ణ,పట్టూరి అంజయ్య, బుర్ర యాదయ్య, సంతోష్ అన్నెపు నర్సింహ్మా , సజ్జనం పాండు,అన్నెపు వెంకన్న, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బోల్లెపల్లి శ్రావణ్, శ్రీధర్, బీసు రాహుల్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి

▸▸ భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుదాం

▸▸ యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ



**మోటకొండూరు, మార్చి 23 (వార్తా వేదిక సూర్య):** బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి 23 ఏళ్ల వయసులోనే తమ ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల 95 వ వర్ధంతి సందర్భంగా పరాయి దేశాల మీద ఆధిపత్యం చెలాయిం చాలని చూస్తున్న అమెరికా దురాక్రమణాలకు,బి జే పి మత తత్వ విదానాలకు వ్యతిరేకంగా పోరాడాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆయన సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలో ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కాగడాల ప్రదర్శన లో ముఖ్య అధితి గా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని 200 సంవత్సరాలు పాలించిన బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 23 ఏళ్ల వయస్సులోనే పోరాడి తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన మహావీరులని కొనియాడారు. భారత దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ అమెరికాకి తొత్తుగా మారి ట్రంపు చెప్పిన ప్రతిదానికి వత్తాసు పలుకుతున్నారని, మిత్ర దేశమైన ఇరాన్ ని కాదని, ఇజ్రాయిల్ కి మద్దతు పలకడం ఇరాన్ నుంచి రావాల్సిన ఆయిల్ సంపదలు రాకుండా ఆగిపోవడం, దేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరల కొరతకు కారణమైందని, ఈ కారణంతో గ్యాస్ ధరలను పెంచి సామాన్యులపై అధిక భారం మోపారని అన్నారు ట్రంప్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు కార్యదర్శి బీరకాయల మధు గోట్టిపాముల సునీల్ కుమార్,సి పి ఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, కార్యవర్గ సభ్యులు ఆలేటి బాలరాజు, బీరకాయల మల్లేష్, బోళ్ళ శ్రీను,పల్లా వెంకన్న, ఎ ఐ వై ఎఫ్ నాయకులు పల్లా పవన్,కర్రే సిద్దులు, రేగు పాండు,జివిలికపల్లి గణేశ్,గాదగాని మణికంఠ,పల్లా శ్రీను, దేవరాజు,ఆర్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ విప్ లు



**యాదగిరిగుట్ట మార్చి 23 (వార్త వేదిక సూర్య ) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర రైతుల పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ విప్ లు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతాంగానికి పెట్టుబడి సాయం "రైతు భరోసా" నిధులను విడుదల చేశారు. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో ఏర్పాటు చేసిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో మీట నొక్కి నిధులను విడుదల చేశారు. రైతుల ఖాతాల్లో నిధులు జమకావడం తో రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. 45 రోజుల్లోగా 9 వేల కోట్ల రూపాయలు రైతులందరి ఖాతాల్లో నిధులు చేరిపోతాయని ప్రకటించడం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ లు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,,బాలు నాయక్,చింతకుంట విజయరామనారావు,యాన్నం శ్రీనివాస్ రెడ్డి ,వేముల వీరేశం, అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్ తదితరులు ఉన్నారు.

# గిగ్ వర్కర్ల సంక్షేమానికి ప్రత్యేక రక్షణ కల్పించాలి

▸▸ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట మార్చి 23 (వార్త వేదిక సూర్య ) :** సాంకేతిక విప్లవం నేపథ్యంలో ఉద్భవించిన గిగ్ ఎకానమీలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అసెంబ్లీ లో ప్రస్తావించారు. ఊబర్ , ఓలా, స్విగ్గి, జోమోటో వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సేవలు అందిస్తున్న యువత నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా ప్రజల అవసరాలను తీర్చడంలో గిగ్ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరికి సరైన ఉద్యోగ భద్రత లేదు.ప్రమాదాలు జరిగినప్పుడు ఆదుకునే నాథుడు లేక అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.ఆరోగ్య భీమా, పెన్షన్ మరియు ప్రమాద భీమా వంటి కనీస సామాజిక భద్రతా సౌకర్యాలు వీరికి అందడం లేదు. గిగ్ వర్కర్లను కేవలం'భాగస్వాములు' గానే చూడకుండా, వారిని కార్మికులుగా గుర్తించి ప్రత్యేక విధానాలను రూపొందించాలి. వారికి వర్తించేలా ప్రమాద భీమా మరియు ఆరోగ్య భీమా పథకాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి.సమాజంలో అంతర్భాగంగా ఉన్న ఈ అసంఘటిత కార్మికుల కష్టాన్ని గుర్తించి, ప్రభుత్వం వారి ఉజ్వల భవిష్యత్తు కోసం సానుకూల నిర్ణయం తీసుకోవాలని అన్నారు .

## బస్వాపూర్ ప్రాజెక్ట్ పూర్తి చేసి తుంగతుర్తి నియోజకవర్గానికి సాగు నీరు అందించాలి

▸▸ అసెంబ్లీలో తుంగతుర్తి నియోజకవర్గం సాగునీరు ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే ప్రస్తావన.



**మోత్కూరు, మార్చి 23 (వార్త వేదిక సూర్య ):** యాదాద్రి జిల్లా పరిధిలో ఉన్న బస్వాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు పూర్తిచేసి నకిరేకల్, భువనగిరి, తుంగతుర్తి నియోజకవర్గాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వ విప్ , నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలలో భాగంగా ఆయన ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఈ బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా ఇచ్చిన 30 కోట్లు ఆర్ఎన్ఆర్ ద్వారా కొంత భువనగిరి తుంగతుర్తి కి ఇచ్చారని మిగతా ప్యాకేజీ ఎప్పటిలోగా ఇస్తారని అడిగారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నకిరేకల్ నియోజకవర్గంలోని చిట్యాల, రామన్నపేట మండలాల రైతులకు 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని సభ దృష్టికి తీసుకొచ్చారు. బస్వాపూర్ రిజర్వాయర్ పై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే వీరేశం పట్ల ఆయా నియోజకవర్గాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ చట్టం చేయాలి

\- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్



**వలిగొండ,మార్చి 23(వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ–సిపిఐ, అఖిలభారత యువజన సమాఖ్య–ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారి కూడలి వద్ద కామ్రేడ్ మారోజు నరసింహ చారి అధ్యక్షతన భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95 వర్ధంతి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న వయసులోనే తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం ప్రాణాలను అర్పించడం జరిగినది అని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఇంకా హార్దిక, అసమానతలు వివక్షల కొనసాగుతూనే ఉన్నాయని వీటి పైన యువత పోరాడాలని అసమానతలు లేని సమాజం నిర్మాణం చేయాలని అన్నారు.ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకిటి మహేష్ మాట్లాడుతూ బ్రిటిష్ కు వ్యతిరేకంగా ఉద్యమించి ఈ దేశ స్వతంత్రం కోసం ఉరికంబన్నీ ముద్దాడిన ఈ గొప్ప స్వాతంత్ర పోరాట యోధులు భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవులు అని అన్నారు వారి ఆలోచన విధానాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు యువత చెడుదారులకు గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ చట్టం చేసి పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శీలం స్వామి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్ ల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ఈ సమాజం కోసం పనిచేయాలని, అదేవిధంగా ఈ దేశ రాజకీయాల్లోకి యువత రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు పోలేపాక యాదయ్య, పులిపల్పుల మల్లేశం, గుండెగాని నాగరాజ్, కట్ల యాదగిరి, మచ్చ లక్ష్మీనారాయణ, కనకబోయిన ఆంజనేయులు, తాలూకా యాదగిరి, కనకబోయిన నందు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ పద్మశాలి ఉగాది సేవా పురస్కారం అందుకున్న రాపోలు రాజశేఖర్



**ఎల్బినగర్, మార్చి 23(వార్తా వేదిక సూర్య) :** పద్మశాలి వ్యాపార్ టెక్స్టైల్డ లైఫ్స్టైల్ ఎక్స్పో ఆధ్వర్యంలో తెలంగాణ పద్మశాలి సంఘం, తెలంగాణ చేనేత ఐక్యవేదిక, తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ సమన్వయంతో హైదరాబాద్లో ఉత్తమ ఉగాది పురస్కరాలు ప్రకటించారు. ఈ మేరకు కేబిఆర్ కన్వెన్షన్ ఎల్బినగర్ నందు ఆదివారం జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ఉత్తమ పద్మశాలి ప్రతిభా సేవా పురస్కారం అందుకున్న రాపోలు రాజశేఖర్. మాజీ మంత్రివర్యులు సినినటులు డాక్టర్ బాబూమోహన్ గారి చేతులమీదుగా సన్మానం పొంది అవార్డు అందుకున్నారు. తెలంగాణ పద్మశాలి సమాజానికి మరియు కార్మికులకు అందించిన సేవలను ప్రముఖులు కొనియాడారు.

## దళిత బంధు రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలి



**మోత్కూరు, మార్చి 23 (వార్త వేదిక సూర్య ) :** గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో రెండో విడత దళిత బంధు పథకానికి విడుదలైన 3 లక్షల రూపాయలను వెంటనే విడుదల చేయాలని మోత్కూరు, అడ్డగూడూరు మండలానికి చెందిన దళిత బంధు లబ్ధిదారులు బందెల శ్రీను, బాలెంల నరేందర్, అలవాల శంకర్,ఇ.అంజయ్య, పి అబ్బులు, జె.గిరిబాబు లు కోరారు. సోమవారం ఈ మేరకు దళిత బంధు లబ్ధిదారులు ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 2023 అక్టోబర్ లో ఈ పథకానికి నిధులు మంజూరు చేయగా కొద్ది రోజులలోనే అసెంబ్లీ ఎన్నికల కోడ్ వచ్చిందని, ఆ తదుపరి రాష్ట్ర ప్రభుత్వం మారటంతో ఈ నిధులు కలెక్టర్ ఖాతా ఫ్రిజ్ లో పెట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్ళు కావొస్తున్న ఈ పథకానికి నోచుకోలేక తమ జీవన పరిస్థితులు అధ్వానంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిదుల విడుదల కోసం గత కలెక్టర్,ఈ.డి.ఎస్సీ ఎస్టీ ప్రజా పతితులను కలిసిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించినట్లు లబ్ధిదారులు పేర్కొన్నారు.

## ఆసిఫ్ నౌహర్ కాలువ టైం ప్రకారం విడుదల చేయాలి

ఎండాకాలంలో మూడు నెలలు పూర్తిగా నిలుపుదల చేయాలి



**చిట్యాల, మార్చి 23 (వార్తా వేదిక సూర్య) :** కక్కిరేణి , రంగమ్మ గూడెం గ్రామ రైతులందరూ కలిసి ఈరోజు చిట్యాల లో ఉన్న ఇరిగేషన్ డిఈ సునీత మేడం ని కలవడానికి వెళితే వారు నల్లగొండలో మీటింగ్ లో ఉన్నానని తెలపడంతో ఫోన్ లో మరో అధికారి ఈఈ జాన్ నాయక్ గారితో మాట్లాడిన రైతులకు మేము వెంటనే కక్కిరేణి, రంగమ్మ గూడెం గ్రామ ప్రాంతాన్ని సందర్శించి తుది నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడంతో అనంతరం అందులో ఉన్న హెల్పర్ ను కలిసి ఆసిఫ్ నహార్ కాలువ కాల పరిమితి (టైం టేబుల్ ) ప్రకటించాలని అలాగే మూడు నెలలు పాటు పూర్తిగా నిలిపి వేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. కాల్వ కింద ఉన్న రైతు పొలాలు పంట పెట్టాలేక , కాలువ లో గుర్రం డెక్క అలం ఉండడంతో పశువులు గేదెలు అందులోకి వెళ్లి ఊపిరాడక చనిపోయిన పరిస్థితి అనేకం సందర్భాలున్నాయి , పొలాల్లో జమ్మి మొలసి ఏమి చేసుకోలేని స్థితిలో చిన్నాచితక రైతులు ఉండడంతో ఆధారం ఉన్న ఏ పంట వేసుకోలేని పరిస్థితి నెలకొందని... గత నాలుగు సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాథుడు లేరని రైతులు ఆవేదన వ్యక్తం.. కాల్వ బందు చేయకపోవడం తో పొలాలు ఆరక ఎలగాడి దున్నలేక , పోలాలు జాలు పట్టి ట్రాక్టర్లు దిగబడి పనికిరాకుండా పోతుందనీ ఇలాగే కొనసాగితే మూసి కాల్వ కి అనుసంధానంగా ఆనేక గ్రామల రైతులంతా కలిసి పెద్ద ఎత్తున మరో సారి ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు... ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పిట్టా రాంరెడ్డి , గుణగంటి సురేందర్రావు , కిషన్ రావు కన్నెబోయిన జగన్ , లింగస్వామి , సైదులు బేక్కంటి మహేందర్ , వేముల సైదులు, నడిగోటి శ్రీను సత్యనారాయణ , నరసింహ , సత్తయ్య ,రాజు , అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**